APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 01-08-2025 | సంపుటి : 15 | సంచిక : 349 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



మంచిరేవులలో చిక్కిన చిరుత

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్






## 15 నెలలు, 115 మంది!

- కాళేశ్వరం ప్రాజెక్టుపై ముగిసిన దర్యాప్తు
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ
- కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరులపై విచారణ
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన కమిషన్

హైదరాబాద్- నీలగిరివార్త :

కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణచేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం,పియర్స్ దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో

మిగతా 2వ పేజీలో..



## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు

# తీర్పు స్పీకర్‌కే!

- అంతిమ నిర్ణయం శాసనసభాపతికే అప్పగింత
- మూడు నెలల గడువు విధించిన సుప్రీంకోర్టు
- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుపై సుప్రీం తీర్పు

నీలగిరివార్త - తెలంగాణ బ్యూరో :

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమ యంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవా లని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి.

- వివరాలు 6లో



## న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

2 లో..



## 3 నెలల్లో ఉప ఎన్నికలు

తీర్పును స్వాగతించిన కెటిఆర్


2 లో..



## స్పీకర్‌కు సూచనలే

- గతంలో ఫిరాయింపులను మరిచిన బిఆర్ఎస్
- మీడియా సమావేశంలో మండిపడ్డ అద్దంకి

2 లో..



2 లో..

## మిలార్డ్

- నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం
- ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్



2 లో..

## రైల్వేలపై సమాచార హక్కు చట్టం.. ఆరా

- విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్
- ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు



2 లో..

## టాటా.. బైబై

- ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం
- జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



2 లో..

## యువరానర్..

- సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్
- ప్రభుత్వానికి నోటీసులు జారీ

## మండల ఆఫీసులకు మాస్టర్ ప్లాన్!

మంత్రి పొంగులేటి వెల్లడి

2 లో..

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న



2 లో..

## సుప్రీం తీర్పు సిఎం రేవంత్‌కు చెంపపెట్టు

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద

హైదరాబాద్- నీలగిరివార్త :

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేకానంద తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ స్పీకర్ దగ్గర ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉంది. ఎమ్మెల్యేల అనర్హత



పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం చరిత్రాత్మకం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటింది. ఉపఎన్నికలు ఎలా వస్తాయి అధ్యక్షా అని అసెంబ్లీలో

మిగతా 2వ పేజీలో..

## 2 నుంచి అన్నదాత సుఖీభవ

- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం
- అధికారులతో సమిక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి- నీలగిరివార్త :

రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ'పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం అన్నదాత సుఖీభవ అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమిక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించను న్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయం తో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీ భవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందు కోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్రం రూ.831.51 కోట్లు రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ బ్లూ మాస్టర్ ప్లాన్‌పై

మిగతా 2వ పేజీలో..

## సమగ్రమైన క్రీడా విధానం

- సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పన
- క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

వనపర్తి- నీలగిరివార్త :

సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగుతోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందన్నారు. దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని





మిగతా 2వ పేజీలో..

## సరోగసి పేరుతో మోసాలు 'సృష్టి'

రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు

హైదరాబాద్- నీలగిరివార్త :



సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసీ చేయక

మిగతా 2వ పేజీలో..

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

- ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్
- లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి

న్యూఢిల్లీ- నీలగిరివార్త :



దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్

మిగతా 2వ పేజీలో..

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజా స్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# స్పీకర్‌కే సుప్రీం సూచనలు

## మీడియా సమావేశంలో మండిపడ్డ అద్దంకి



**హైదరాబాద్- నీలగిరివార్త:** ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. దీనిపై ఎవరికి వారు వక్రభాష్యాలు చెబుతున్నారనిన్నారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ బిఆర్ఎస్ నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారని, గతంలో వారు చేసిన ఫిరాయింపుల గురించి మాట్లాడాలన్నారు. అక్రమాలకు పాల్పడి సమర్థించుకోవడం బిఆర్ఎస్ నేతలకే దక్కిందని అన్నారు.

# మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

## సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న



**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

## ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



**హైదరాబాద్ -నీలగిరివార్త:** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాల బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య,సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు.

# దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు- పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు.

# సరోగసి పేరుతో మోసాలు 'సృష్టి'

మొదటిపేజీ తరువాయి..

పోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు.

# మంచిరేవులలో చిక్కిన చిరుత

**హైదరాబాద్- నీలగిరివార్త :** గత 12 రోజులుగా అధికారులకు కంటి మీద కునుకులేకుండా చేసిన చిరుతపులి ఎట్టకేలకు చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత పడిందని అధికారులు ప్రకటించారు. దీనిని నల్లమల్ల అడవిలో వదిలిపెట్టనున్నట్లు-తెలిపారు. నగర శివారులో గత రెండు వారాలుగా చిరుత సంచారం జనాలను భయాందోళనకు గురి చేస్తూ వచ్చింది. మృగవని పార్క్ గ్రేహౌండ్స్ పరిధిలో చిరుత సంచారం కలకలం రేపింది. దీనిని బంధించేందుకు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు చేశారు అధికారుల. అయినా అది చిక్కకుండా అధికారును ముప్పు తిప్పలు పెట్టింది. ఈ క్రమంలో గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకోటిక్ పార్క్‌లో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత చిక్కింది. దీనిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

**హైదరాబాద్- నీలగిరివార్త :** సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు.

# రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

- విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్
- ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు



**హైదరాబాద్- నీలగిరివార్త :** సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్ధకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷-లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

# తీర్పును స్వాగతించిన బీఆర్ఎస్ ఉపనేత కెటిఆర్

## 3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య



**హైదరాబాద్- నీలగిరివార్త :** 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

# మండల ఆఫీసులకు మాస్టర్ ప్లాన్!

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- సకల సౌకర్యాలతో నిర్మాణ ప్రణాళికలపై ఆదేశాలు
- ఏదులాపురం తరుణీ హాట్ వద్ద స్థలం పరిశీలన



**ఖమ్మం, నీలగిరివార్త :** సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జికలెక్టర్‌ల నుంచి మంత్రి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగినవిధంగా ప్రణాళికలు,డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండలస్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టేందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రమైన క్రీడా విధానం

మొదటిపేజీ తరువాయి..

పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అంద జేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- బాధ్యతలు మరింత విస్తరించ బోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని అన్నారు.

# 2 నుంచి అన్నదాత సుఖీభవ

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు అమరావతిలో బయోడైవర్సిటీ ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

# 15 నెలలు, 115 మంది!

మొదటిపేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సుప్రీం తీర్పు సిఎంకు చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును తప్పుపట్టేలా వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఉపఎన్నికలు ఎలా వస్తాయో సుప్రీం కోర్టు చెప్పింది అని వివేకానంద తెలిపారు. సీఎం అధికార మదంతో రాచరికాన్ని తలపించేలా మాట్లాడిన వ్యాఖ్యలకు విరుద్ధంగా సుప్రీం తీర్పు ఇచ్చింది. సుప్రీం తీర్పు మీద ఏ మాత్రం నమ్మకమున్నా పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి. పార్టీ మారగానే ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యత్వాన్ని కోల్పోయేలా చట్టం తెస్తామని ఏఐసీసీ మేనిఫెస్టోలో చెప్పారు. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో అది ఒకటని రాహుల్ చెప్పారు. ఏ మాత్రం తాను మేనిఫెస్టోలో పెట్టిన దానిపై గౌరవమున్నా రాహుల్ ఎమ్మెల్యేల అనర్హత వేటు- కోసం చొరవ చూపాలి అని వివేకానంద పేర్కొన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీది ఓ మాట.. గల్లీలో రేవంత్ రెడ్డిది ఇంకో మాట. ద్వంద్వ ప్రమాణాలకు కాంగ్రెస్ చిరునామాగా మారింది. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించడానికి వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చింది. ఇక మూడు నెలలు ఆగకుండా స్పీకర్ వెంటనే తన నిర్ణయం ప్రకటించాలన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# భారత్ కు పంగనమాలు పెట్టుతున్న " కుమార్ "..?

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావుగౌడ్) : నీలగిరి వార్త

**తొండ ముదిరి ఊసరవెల్లి అవతారంలో " కుమార్ "**

**-కెనడా దేశపు క్రిస్టియన్స్ చందాలతో**

**-సోకుల రాజా " కుమార్ "..?**

**-విదేశీయుల డబ్బులతో ఇండియాలో సేవా ముసుగులో అవినీతి..?**

**-ప్రతి సేవకు దొంగ బిల్లులతో ఐ.టి.రిటర్న్ చూపిస్తున్న..?**

**-క్రిస్టియన్ డబ్బులుతో యంయల్ ఏ సీటు కొనుగోలుకు ప్రయత్నాలు..?**

**-అదిమ,బడుగు,బలహీన వర్గాల**

**కుటుంబాలే "కుమార్" కు ఆదాయ హుండి..?**

సా రిం చి న మార్గం



మానవత్వం అంటే కరుణ,ప్రేమ, దయ, అహింస మరియు ఇతరులకు సహాయం చేసే గుణం. ఇది మనుషులందరికీ ఉండా ల్సిన ముఖ్యమైన లక్షణం. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా అందరినీ ప్రేమించడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, హింసకు పాల్పడకపోవడం మానవత్వం యొక్క లక్షణాలు. 1986లో మానవత్వం అనే ముసుగులో విదేశలలోని క్రిస్టియన్ ల దశమ భాగం పై కన్నేసిన కుమార్ ..9మంది సభ్యులతో కూడిన దండు పాళ్యం బ్యాచ్ తయారు చేసుకోని ఈ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తూ.. క్రమంగా సంవత్సరాల తరబడి కాలం నెట్టుకొస్తూ,కెనడా,అమెరికా,ఇండియాలో రిలయన్స్ వంటి తదితర విదేశీ,స్వదేశీ కరెన్సీలతో తన పిట్ట గూడు లాంటి సామ్రాజ్యాన్ని మహాసామ్రాజ్యాంగ తయారు చేసుకున్న వైనం పై భారతదేశం లో ఎన్ .ఐ.ఏ.,రా,ఇంటర్ పోల్ వంటి దేగకన్ను వంటి నిఘా సంస్థల కన్నుకప్పి " కుమార్ " బిక్షగాడి నుండి నేడు రాష్ట్రం లోనే సంపన్నుడులలో ఒకడుగా మారి పోయాడు. ఇందుకు అతను అను నమ్మిన వాడ్ని మోసం చేయడం "ఎదుటి వాడ్ని అంచనా వేయడం...ఈ నేర్పరితనంతో ఓ జిల్లా ప్రధాన కార్యాలయం లో ప్రైవేటు వ్యక్తి అయిన " కుమార్ " జిల్లా మేజిస్ట్రేట్ ఒక గదిన్నే తనకు అనుకూలంగా అప్పగించడం గమనార్హం..

**(కుమార్ జీవితంలో ఎదిగిన ప్రతి అడుగు పై నీలగిరి వార్త దినపత్రిక చేసిన ప్రత్యేక ఇన్విస్టిగేషన్ సమాచారం ద్వారా వరుస కథనాలతో వీక్షకుల ముందుకు రానున్నది అతి త్వరలో...)**

# ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తున్న కూటమి ప్రభుత్వం

దుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్థానిక దేశం పార్టీ నాయకులు చెప్పారు. ఇక్కడ మండలంలోని పోతంగి పంచాయితీ పరిధిలోనున్న అంతే రి గూడ గ్రామంలో గురువారం సూపర్ పరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామ ప్రజలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న మన సంక్షేమ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తున్నారని వారు చెప్పారు. అర్హుల ట్కన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఆయా పథకాలను అందిపుచ్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కే. ధనేరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు టి సుబ్బారావు, పోతంగి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు జి. భీమరాజు, వార్డు సభ్యులు కే రాజు పాల్గొన్నారు.



# హామీలు తప్ప... అమలు కానీ కూటమి ప్రభుత్వ హామీలు. అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం.

దుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

కూటమి ప్రభుత్వం హామీలు గుప్పించడం తప్ప... అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని, అరకు ఎమ్మెల్యే రేగ0. మత్స్యలింగం చెప్పారు. స్థానిక మండలంలోని కించమండ పంచాయతీ పరిధిలోనున్న కోసం కోసం గూడ గ్రామంలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు పరుస్తామని హామీలు గుప్పించారే తప్ప సూపర్ సిక్స్ పథకాలలో ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో గిరిజనులకు దరిచేయడం లేదని ఆయన చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల పేరిట గిరిజన ప్రాంత అభివృద్ధిని పూర్తిగా కనుమరుగు చేస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజానీకం అంతా కూటమి ప్రభుత్వ మోసపూరిత హామీలను తిప్పుకొట్టేందుకు సంసిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న మోసపూరిత తీరును ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి సరియైన గుణపాఠం ప్రజలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరి, వైసిపి శెట్టి ఆనందరావు, కించమండ పంచాయతీ ఎంపీటీసీ జయ, వైసిపి మండల అధ్యక్షుడు పరశురాం, వైసీపీ సీనియర్ మండల నాయకులు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ)

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

విద్యా రంగ సమస్యలను తక్షణమే పరిష్కరిం చాల్సిందిగా డిమాండ్ చేస్తూ.. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం చోడవరంలో విద్యార్థులు ర్యాలీ, మానవహారం, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ డిగ్రీ అడ్మిషన్లను ఆఫ్లైన్లో తక్షణమే ప్రారంభించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, మెస్ ఫీజులను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్లు కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉండడం వలన ఆయా కోర్సులు పూర్తిచేసుకుని సర్టిఫికెట్ల కోసం వెళ్లే విద్యార్థుల మీద కాలేజీలు ఒత్తిడి తెస్తూ ఫీజులు పూర్తిగా కడితేనే సర్టిఫికెట్లు, టీసీలు ఇస్తామని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. గత్యంతరం లేక ఉన్నత చదువులు చదవడం కోసం వెళ్లేవాళ్లు, సర్టిఫికెట్లు అవసరం అయిన పేద మధ్య తరగతి విద్యార్థులు అప్పులు చేసి, ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియ జేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలల మూసివేత కోసం తీసుకొచ్చిన 117 జీ.వో ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వెంటనే రద్దు చేస్తామని యువ గళ0 పాదయాత్రలో హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన హామీని నిలబెట్టు కోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టల్స్ కు సొంతభవనాలు లేక అద్దె భవనాల్లో, కూలిపోయే బిల్డింగుల్లో ఇబ్బందులకు గురవుతూ విద్యార్థులు ఉంటున్న పరిస్థితి ఉందని, జిల్లాలో ప్రతి రెండు బీసీ హాస్టల్స్ కు ఒక వార్డెన్ మాత్రమే ఉన్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్స్ లో కుక్ , కమాటి, వాచ్మెన్ పోస్టు ఖాళీగా ఉన్నాయిని, వాటిని భర్తీ చేయాలన్నారు. డిగ్రీ అడ్మిషన్లు ఆగస్టు వచ్చినా ఇంకా ప్రారంభించలేదని, డిగ్రీలో మేజర్ , మైనర్ సబ్జెక్టు అని, మల్టీ ఎంట్రీ - మల్టీ ఎగ్జిట్ అనే పేరుతో ఎప్పుడైనా కాలేజీలో జాయిన్ అవ్వచ్చు లేదా కాలేజీ నుంచి మధ్యలోనే చదువు ఆపేయవచ్చు అనే అవకాశాన్ని కూడా 2020 నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకురావడం జరిగిందని, దీనివలన విద్యార్థులను చదువు వైపు కాకుండా చదువుకు దూరం చేయడానికి ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. పాఠశాలల మూసివేత కోసం తీసుకొచ్చిన




జీవో నెంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలి, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, మెస్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలి. అన్ని రకాల హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వాచ్మెన్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి. డిగ్రీలో మేజర్ , మైనర్ సబ్జెక్టు మల్టీ ఎంట్రీ - మల్టీ ఎగ్జిట్ విధానాలను రద్దు చేయాలి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీలను రెగ్యులరైజ్ చేయాలి. ప్రతి మండలంలో ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలి. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మంచినీరు, తరగతి గదులు, ఆటస్థలం, లైబ్రరీ, ల్యాబ్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు ప్రభుత్వమే టెక్ట్స్ పుస్తకాలు సప్లై చేయాలి. నూతన జాతీయ విద్యా విధానం 2020 ను వెంటనే రద్దు చేయాలి. విద్యాసంస్థల సమయానికి అనుకూలంగా ఆయా రోడ్లలో విద్యార్థులకు సరిపడా బస్సులు నడపాలి. తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులతో ఆందోళన చేపట్టి, తహసిల్దార్ రామారావుకు విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా కమిటీ సభ్యులు బి.కుమార్ , బి.గణేష్, ఎం.మనోజ్, వై.రాజు ,ఆర్.రామకృష్ణ , వై.వరహాలు నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయండి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం తాడిపూడి లో ఉన్న పైడిమెట్ల ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడుకి వినతి పత్రం ఇచ్చిన పైడిమెట్ల పథకం చైర్మన్ కమిటీ సభ్యులు . పైడిమెట్ల ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 5000 ఎకరాలకు సాగు, త్రాగునీరు అందించడానికి 2003 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. 2007 వ సంవత్సరంలో సాగు త్రాగునీరు నిమిత్తం ప్రారంభించారు. అప్పటినుండి ఇప్పటివరకు మరమ్మత్తులు నిమిత్తం ఏ విధమైన నిధులు మంజూరు చేయలేదు స్టేజ్ వన్ లో పంపులు, మోటర్లు నిరుపయోగంగా ఉన్నాయి ట్రాన్స్ఫార్మో ప్యానల్ బోర్డులో కంప్లైంట్ లు ఉన్నాయి తరచూ ట్రాన్స్ఫర్లు కాలిపోవడం కొత్తవి ఏర్పాటు చేయకపోవడం సాగునీరుకి అనేక ఇబ్బందులు వస్తున్నాయని. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ని పాలకొల్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోపైడిమెట్ల ఎత్తిపోతల పథకం చైర్మన్ రామచంద్రమూర్తి వైస్ చైర్మన్ గన్ని సత్తిబాబు కమిటీ సభ్యులు మద్దిపట్ల శ్రీనివాస్, మండ గోవిందరాజు కలిసి ఎత్తిపోతల పథకం పై వివరణ ఇచ్చి వాటి సమస్యలు పరిష్కరించాలని నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఇటీవల కూడా ఒక ట్రాన్స్ఫర్ కాలిపోయిందని మంత్రి కి తెలియజేశారు. తొందరగా నిధులు మంజూరు చేసే మరమ్మత్తులు చేయాలని విన్నవిచ్చారు మంత్రిగారి సాన ుకూలంగా స్పందించి సాగునీరుకి త్రాగునీరుకి ఎటువంటి ఇబ్బందే లేకుండా తొందరగా నిధులు మంజూరయ్యేలాగా తన వంతు కృషి చేస్తానని హామీ వచ్చారని చైర్మన్ రామచంద్ర మూర్తి తెలియజేశారు.



# నల్లరాయి క్వారీ నిర్వాహకుల గుపెట్లో పోలీసు,రెవిన్యూ అధికారులు

**-క్వారీనీ అడ్డుకుంటున్న గిరిజనులపై స్టేషన్ కు పిలిపించి బెదిరింపులు,**

**సమీప గ్రామాల గిరిజనులు క్వారీ**

**-నిర్వహణకు వ్యతిరేకిస్తున్న అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులు,**

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

నల్లరాయి క్వారీ నిర్వహణతో క్వారీ సమీప గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బం దులు గురవుతున్నమని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మండలం లో గబ్బంగి పంచాయతీ దేవరపల్లి గ్రామ సమీపన్న నిర్వహిస్తున్న నల్ల రాయిక్వారీ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతుంది, క్వారీ నిర్వహణతో సమీప గ్రామాల ప్రజల నివాస గృహాలు దెబ్బతిన్నడమే కాకుండా వ్యవ సాయం ,ప్రకృతి కూడా దెబ్బతిం టుందని స్థానికులు మండి పడుతున్నారు, కోరి నిర్వహణ విరమించుకోవాలని గతంలో ఎన్ని మార్లు అధికారులను ఫిర్యా దులు చేసిన పట్టించుకున్న పాప నా పోలేదని దీంతో కురిడే మెట్ట గ్రామానికి చెందిన కొంతమంది చిన్నారులు కూడా ఈ బ్లాస్టింగ్ శబ్దాలతో మృత్యువాత పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు, పంట పొలాల మధ్య ఉన్న ఈ నల్ల రాయి క్వారీ నిబం ధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వా హకులు బోర్ రిగ్గింగ్లతో బ్లాస్టింగ్ లు చేస్తుండడంతో చుట్టుపక్కల సమీప గ్రామాల గిరిజనుల నివాసగృహాలు బిటలూరి నేలమట్టం అవుతున్నాయని ఆయా గ్రామాల గిరిజనులు అంటున్నారు, దీంతోపాటు వ్యవసాయం, పకృతి దెబ్బతింటుందని మండిపడుతున్నారు తక్షణం క్వారీ నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు, ప్రభావిత గ్రామాల గిరిజనులు క్వారీ నిర్వహణతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గతంలో సంబంధిత శాఖ అధికారులతో పాటు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తే రెవిన్యూ పోలీస్ శాఖ క్వారీ నిర్వాహకులతో కుమ్మకై వ్యతిరేకిస్తున్న గిరిజనులను గుర్తించి రోజుల తరబడి పోలీస్ స్టేషన్ కు పిలిపించుకుని బెదిరింపులకు గురి చేస్తు న్నాండం గిరిజనులకు మరింత కలవర పడు తుందని స్థానిక ప్రజలు ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు, సమీప గ్రామాల గిరిజనుల సమస్యలు నేటికి సంబంధిత అధికారులకు ఎందుకు మింగుడు పట్టడం లేదని రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు, క్వారీ చుట్టుపక్కల ఎంతో విలువైన వ్యవసాయం, సాగు బడిలో ఉన్న పంటలను తీవ్ర దెబ్బతింటుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు, మా బాగోగుల కోసం క్వారీని అడ్డుకుంటే నిర్వా హకులకు ఎందుకు అధికారులు కొమ్ము కాస్తున్నారని, పలువురు అంటున్నారు, క్వారీ నిర్వహణతో గిరిజనుల ఆస్తులను తీవ్ర నష్ట పోతుందని తక్షణం క్వారీ పై నిజానిధారణ కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఏకపక్షంగా తీర్మానం కూడా చేసిందని స్థానికులు అంటున్నారు, 5వ షెడ్యూల్ గిరిజన ప్రాంతంలో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ, లేకుండా, గ్రామసభలు నిర్వహించకుండా పీసా ,1/70, చట్టాలకు వ్యతిరేకంగా క్వారీ నిర్వహణకు ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్,







రెవిన్యూ, సంబంధిత శాఖ అధికారులు అను మతులు ఏవిధంగా ఇచ్చారు బహిర్గతం చేయాలని గిరిజనులు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తు న్నారు, గిరిజనులు ఏ విధంగా నష్ట పోయిన పరవాలేదనే ధోరణితోనే సంబం ధిత శాఖ అధికారులు వ్యవహరి స్తున్నా రని, కేవలం మూడు పూలు తీసుకుని ఏకపక్షం నిర్ణయంతోనే క్వారీ నిర్వ హణకు అనుమతులు మంజూరు చేశారని స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్నారు,

**-అనుమతులు గోరింత చేసేది కొండంత:**

దేవరపల్లి నల్లరాయి క్వారీ నిర్వహణ గోవింద పోకడలుగా తయారైంది, అనుమతులు గోరింత అయితే చేసే పని కొండంత అన్నచందంగా తయారయింది, బోర్ రెగ్గింగ్లు ఏర్పాటు చేసి ఏకంగా పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా కొండంత పిండి చేసి తవ్వకాలు జరిపి స్తున్నారు, సమీప గ్రామాల గిరిజనులు సంబంధిత శాఖ అధికారుల ఫిర్యాదు చేసిన గిరిజనులకు వ్యతిరేకంగా క్వారీ నిర్వాహకులకే మద్దతు ఇస్తూ ఉన్నదంతా దోచుకో అనే చందంగా అధికారుల వ్యవహారం కనిపిస్తుండడంతో మా బాధలు ఎవరికీ చెప్పుకోవాలో తెలి యని దుస్థితిలో ఉన్నామని క్వారీ సమీప గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా క్వారీ నిర్వహణ అనుమతులు రద్దుచేసి గిరిజనులపై బెది రింపులు మాను కోవాలని, అక్రమంగా క్వారీ నిర్వ హిస్తున్న యాజమాన్యం మధ్య వర్తులుగా ఉన్న దళారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షాన సమీప ప్రభావిత గ్రామాల గిరిజనులతో ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ముట్ట డిస్తామని గిరిజనులు బహిరంగానే హెచ్చరిస్తున్నారు.

# మంచిరేవులలో చిక్కిన చిరుత

హైదరాబాద్,జూలై31( నీలగిరి వార్త):


గత 12 రోజులుగా అధికారులకు కంటి మీద కునుకులేకుండా చేసిన చిరుతపులి ఎట్టకేలకు చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత పడిందని అధికారులు ప్రకటించారు. దీనిని నల్లమల్ల అడవిలో వదిలిపెట్టనున్నట్లు- తెలిపారు. నగర శివారులో గత రెండు వారాలుగా చిరుత సంచారం జనాలను భయాందోళనకు గురి చేస్తూ వచ్చింది. మృగవని పార్క్ గ్రేహౌండ్స్ పరిధిలో చిరుత సంచారం కలకలం రేపింది. దీనిని బంధించేందుకు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు- చేశారు అధికారుల. అయినా అది చిక్కకుండా అధికారులను ముప్పు తిప్పలు పెట్టింది. ఈ క్రమంలో గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకోటిక్ పార్క్లో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత చిక్కింది. దీనిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

# నీలగిరివార్త

## సంపాదకీయం

# సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రద్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభివనందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లేవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.



# సృష్టిలోకల్తీలేనివి అమ్మ పాలుమాత్రమే.”

# (అమ్మ పాలు అమృతం)

(ఆగస్టు 1 న ప్రపంచ తల్లి పాల దినోత్సవం సందర్భంగా) పిల్లలకు పాలు ఇచ్చే వారిని స్థన్య జీవులు అంటారు.ఇలాంటి వాటికి వెన్నె ముఖ వుంటుంది.మనిషి కూడ ఇలాంటి వాడే.ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1 న ప్రపంచ తల్లి పాల దినోత్సవం నిర్వహించడం ఆనవాయితి గా వస్తూ వుంది.సృష్టి లో జరిగే ప్రతిదీ పరస్పర ఆధారితం గా జరుగుతూ వుంది.పురుడు వచ్చే సమయానికి తల్లి పాలు ఉత్పత్తి కావడం,అప్పుడే పుట్టిన బిడ్డకి ఏమి తెలియక పోయినా,పీల్చె ఒక్క విధ్య మాత్రం తెలవడం,బిడ్డ పాలు తాగగానే తల్లికి తేలికగా అనిపించడం సృష్టి ధర్మం.బిడ్డకి పాలు ఇస్తే తల్లి అందం ఆవిరి అవుతూ వుందనే మూర?త్వం వల్ల అమృత తుల్యమయిన తల్లి పాలను బిడ్డకి దూరం చేస్తూ వున్నారు నేటి తరం కొంత మంది తల్లులు.ఆగస్టు మొదటి వారం తల్లి పాల వారం ని పురస్కరించుకుని తల్లి పాల ప్రాధాన్యత ని,ఐ.సి.డి.యస్ శాఖ ఆయా,గ్రామాలు,పట్టణాలలో అంగన్వాడీ టీచర్,ఆయాల ద్వార విస్తృత ప్రచారం నిర్వహిస్తారు.ఇంటింటికి తిరిగి వాని గొప్పతనం తెలియ చేస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం అంతరించిపోతున్న తల్లి పాల సంస్కృతి వల్ల ఏటా వివిధ రోగాలతో ప్రపంచ వ్యాప్తంగా 20 లక్షల మంది చిన్నారులు మృత్యువాత పడుతున్నారని సర్వేలు తెలియజేస్తున్నాయి. ఈ మార్పునకు ప్రధాన కారణం పారిశ్రామికీకరణ. ఈ దశలో ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాలలో చేరడం, సమయంలో తమ పిల్లలకు పాలు పట్టే సమయం సరిపోయేది కాదు.వారు పిల్లలకు పాలు పట్టడం వల్ల సమయం వృధా అవుతూ వుందని పరిశ్రమల యాజమన్యములు భావించాయి.ఇందువల్లె తల్లి పాలకు ప్రత్యామ్నాయముగ పాల పొడులు,పాల సీసాలు కనిపెట్టినారు.వీని ఉత్పత్తి బహుళ జాతి కంపెనీల కి వెళ్ళినది.వీరు వివిధ రకాల వ్యాపార ప్రకటనల తో తమ వ్యాపారం ని పెంచుకుని కోట్లు గడిస్తున్నన్నారు. లితల్లి పాల ప్రాధాన్యత,ఉపయోగాలను తెలుసుకుందాం.

1. అలర్జీలు రాకుండా నిరోధించడానికి ముర్రుపాలు తోడ్పడతాయి.

2.ముర్రుపాలలో శిశువుకు కావలసిన అన్ని పోషకవిలువలు బిడ్డ శరీరానికి అందుతాయి.

3. బిడ్డకు మొదట వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుంది.

4. శిశువులకు ప్రకృతి ప్రసాదించిన సహజ అత్యుత్తమమైన పౌష్టికాహారం.

5. బిడ్డ సులువుగా జీర్ణమౌతాయి.

6. ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంటాయి.

7. తల్లిపాలవలన మలవిసర్జన సులభంగా జరుగుతుంది.

8. శిశువులకు దృష్టిలోపం రాకుండా నివారించడానికి దోహదపడతాయి.

9. తల్లికీ, బిడ్డకు చక్కని అనుబంధం ఏర్పడుతుంది.

10. వ్యాధుల బారి నుండి తల్లిపాలు రక్షిస్తుంది.

11. బిడ్డకు ప్రుతివరం కొనవలసిన అవసరంలేదు.

12. తల్లిపాలు సురక్షితమైనవి రోజులో ఆ 24 గంటలూ తల్లిపాలు లభిస్తాయి.

13. తల్లిపాలలో శిశువులకు కావలసిన అన్ని పోషక పదార్థాలన్నీ పూర్తి మోతాదులో ఉంటాయి.

14. శిశువునకు కావలసిన ఉష్ణోగ్రతలో ఉంటాయి.

15. బిడ్డ కోరుకున్న ప్రతిసారి పగలైనా, రాత్రైనా తల్లిపాలు పట్టాలి. బిడ్డ ఎంతసేపు పాలు త్రాగుతుంటేఅంతసేపు తాగిస్తుండాలి.

16. తల్లిపాలు తాగే పిల్లలు ఆకస్మిక మరణానికి గురయ్యే అవకాశం (సడన్ ఇన్ ఫాంట్ డెత్ సిండ్రోం) తక్కువని కొన్ని పరిశోధనల్లో వెల్లడైంది.

17. తల్లిపాల వలన పోషకాహార లోపాలు తగ్గి 13 శాతం శిశు మరణాలరేటు తగ్గించవచ్చు. (మనదేశం, రాష్ట్రంలోనే శిశు మరణాలు అధికం)

18. శిశువులు అనారోగ్యంగా ఉన్నా తల్లిపాలు పట్టాలి.

19.మండువేసవిలోనైనా శిశువుకు ఎలాంటి నీరు పట్టనవసరం లేదు. ఎందుకంటే తల్లిపాలలో 90 శాతం నీరు ఉంటుంది. తల్లిపాలు త్రాగే శిశువులకు తల్లి పాల నుండి తగినంత నీరు లభిస్తుంది.

20. శస్త్రచికిత్స ద్వారా పుట్టిన పిల్లలకు కూడా వెంటనే తల్లిపాలు పరిశుభ్రమైన గిన్నెలో పిండి చెంచాతో లేదా ఉగ్గుగిన్నెతో పట్టించాలి.

21. శిశువుకు తల్లిపాలు ఇచ్చే టప్పుడు సరైన రీతిలో ఇవ్వాలి.

22. ఉద్యోగినులైతే శిశువుకి కనీసం నాలుగు గంటకొకసారి పాలివ్వాలి.

23. బిడ్డల్ని వదిలి కూలి పనికి వెళ్లే తల్లులు తమ పాలను ఒక పరిశుభ్రమైన గ్లాసులో పిండి 8 గంటలలోగా ఆపాలను శిశువులకు చెంచాతోగానీ లేదా ఉగ్గుగిన్నెతోకాని పట్టవచ్చును.

24. తల్లిబిడ్డకు పాలివ్వడం వలన మొదటి 6నెలలలోపు అండం విడుదల కానందున గర్భం దాల్చే అవకాశం లేదు. తల్లికి సహజ కుటుంబ నియంత్రణ పద్ధతిగా ఉపయోగపడుతుంది. ఈ పద్ధతినే “లాక్టేషనల్ ఎమోనోరియా లేదా లామ్' అని అంటారు.

25. పిల్లలకు పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా లేకుండా ఎలాంటి మందులు వాడరాదు.

26. ఒక తల్లి మరో బిడ్డకు అత్యవసరమైన సమయాలలో పాలు పట్టించవచ్చును.

27. దీర్ఘకాల వ్యాధులు ఉన్న తల్లులు వైద్యులు సలహామేరకు శిశువులకు పాలివ్వాలి.

28. హెచ్.ఐ.వి. ఇన్‌ఫెక్షన్ ఉన్న తల్లులు పోతపాలు సురక్షితంగా ఇవ్వలేనప్పుడు కేవలం తమ పాలను 6నెలల వరకు శిశువులకు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరం. ఎట్టి పరిస్థితులోనూ కలగలుపు (మిక్స్‌డ్) ఫీడింగు ఇవ్వకూడదు. ఏదో ఒక్కపాలుమాత్రమే ఇవ్వాలి.


29. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు ప్రకారం శిశువుల గరిష్ఠ పెరుగుదలను మానసికాభివృద్ధిని ఆరోగ్యాన్ని సాధించాలంటే వారికి మొదట 6 నెలలపాటు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలి.

30. కేవలం తల్లిపాలను మాత్రమే తాగించడం శిశువు జీవితానికి శు భారంభం పలుకుతుంది. అవి వారిని చురుగ్గా చేసిబీ మేధా ప్రతిభను పెంచుతుంది.తల్లిపాలవల్ల శిశువుకే కాదు...తల్లికి కూడా అనేక లాభాలు ఉన్నాయి. కొన్ని రకాల (ఉదాహరణకు : రొమ్ము గర్భసంచి, అండాశయం మొదలగు క్యాన్సర్లు) క్యాన్సర్లు తక్కువగా వస్తాయని, అధ్యయనాలు చెబుతున్నాయి. తల్లిపాల సంస్కృతి ఒక సామాజిక బాధ్యత. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి తల్లిపాల సంస్కృతిని పెంపొందించుకోవాలి.మనకు అంతగా తెలియనిది ఇటీవలే బెంగాల్‌లో రూపుదిద్దుకున్నది...విదేశాలలో విస్తారంగా ఉన్నది అమ్మపాల బ్యాంక్ దాన్నే మదర్ మిల్క్ బ్యాంక్ అనీ, బ్రెస్ట్ మిల్క్ బ్యాంక్ అని పిలుస్తున్నారు. ఈ బ్యాంకులో దాచే పాలు 6 నెలలున్నా పాడవ కుండా భద్రంగా ఉంటాయి. తల్లిపాలు చాలని పిల్లలకు, పాలే పడని తల్లులకు ఈ బ్యాంక్ వరంలా మారి అనేక మందిని ఆకర్షిస్తోంది. అవసరంలో ఉన్న పిల్లలకు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎంత కావాలంటే అంత, ఎక్కడికి తేవాలంటే అక్కడికి క్షణాలలో చేర్చే వ్యవస్థగా ఈ మిల్క్ బ్యాంకలు... తయారై ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అమెరికా లోనే 25 మిల్క్ బ్యాంకులు, ఉన్నాయంటే ఇవి పొందుతున్న జనాదరణ ఎంతటిదో ఆలోచించుకోవచ్చు. అమ్మకు పాలు పడక పోయినా, పడ్డపాలు చాలక పోయినా, బిడ్డపుట్టగానే అమ్మ పోయినా పోతపాలు అవసరమవుతాయి.తల్లులారా.. మీ పిల్లలకు మీ పాలు తాగించండి. శిశువు ఎదుగుదలకి చేయూత నివ్వండి.తల్లి పాల ఉపయోగాలు తెలుసుకొండి.

# సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

## - ముందస్తు బెయిల్ రద్దు చేసిన సుప్రీం

## -మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం



న్యూఢిల్లీ,జూలై31( నీలగిరి వార్త): ఏపీ సీఐడీ వ రా జీ చీ ఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరిం చింది. ఇకపోతే సంజయ్ కోర్టు ముందు లొంగిపోవడానికి మూడు వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించ వచ్చని తెలిపింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు రాయడంపై గత విచారణ సందర్భంగా ధర్మాసనం విస్మ యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తి చేసినట్లు- ఉందని వ్యాఖ్యానించింది. నిర్వ హించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారు.. ఇదెలా సాధ్యం అని ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు.. అన్ని చూసుకోవాలి గానీ, ఇష్టానుసారం చేస్తే ఎలా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ-నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్యాప్ -టె-క్నాలజీస్‌కు ఇచ్చి, రూ.1.19 కోట్లు- చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించక పోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

నేరడు మెట్ లోని అంబేద్కర్ భవన్ లో నేడు అనగా 31 జులై నా పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు ముఖ్య అతిథులుగా నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్. మల్కాజ్గిరి మండల తాసిల్దారు శ్రీమతి అనంతలక్ష్మి . మరియు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జె. పాండు మల్కాజ్గిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ. పరమేశ్వర్ రెడ్డి అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి.ఎస్ శ్రీనివాస్. భాగ్యనగరం మాల మహానాడు అధ్యక్షులు మరియు ఎలిమేలా జ్ఞానేశ్వర్ కటికేలా వివేకానందు హేమంతు. నాగ మల్లేష్ ఎస్సీ ఎస్టీ పోవా ఆక్ట్ నెంబర్ శరం గిరీ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవానికి మహిళలు మరియు బస్తివాసులు ముఖ్యంగా కార్మికులు తరలివచ్చారు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కొరకు మాట్లాడుతూ అర్హత ఉన్నవాళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం తాసిల్దార్ అందజేశారు మరియు ఇదే కోవకు చెందినటువంటి సమస్య రేషన్ కార్డుల విషయమై పేర్లు లేని వాళ్ళకి పేర్లు నమోదు చేయగలరని కొత్త రేషన్ కార్డులు మంజూరు కానీ మహిళలు అడిగారు ఈ సమస్యను లేవనెత్తి మాకు సత్వరమే న్యాయం చేకూర్చగలరని కోరారు. బస్తీలో నిరుపేదలు అధిక శాతం లో నివసిస్తున్నారు వారికి సంబంధించి 200 యూనిట్లు లోపు ఉన్న గృహానికి ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుంది కానీ కొన్ని ఇంటి యజమానులకి ఆ పథకం వర్తించట్లేదని చెప్పి వాళ్ళు నొక్కి చెబుతున్నారు సత్వరమే మాకు సైతం ఈ పథకం అమలు పరిచేలా మీరు చర్యలు తీసుకోగలరని మండల ఆఫీసు తాసిల్దార్ వినతి పత్రాన్ని అందజేశారు.

స్థానిక తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిరక్షణ కొరకు సివిల్ డే అనే కార్యక్రమము ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిర్వహిస్తున్నాము మీకున్న ఇబ్బందులను మా దృష్టికి తీసుకొని రావడం వల్ల వాటిని అంచెలంచెలుగా త్వరితగతిన పూర్తి చేయడానికి మేము ప్రయత్నిస్తామని అన్నారు. నేరేడుమెట్




పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ. యువత దురల మాటలకు పాల్పడుతున్నారని సైబర్ క్రైమ్ నేరాలు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఎప్పటికప్పుడు తల్లి దండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మీ పరిసర ప్రాంతాలలో కొత్తగా ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు కనిపించినట్లయితే మాకు సమాచారం చేరవేయాలని వీరి ద్వారా ఏమైనా క్రిమినల్ కేసులు జరిగినట్లయితే త్వరగా తెలుసుకోవడానికి వీలుంటుంది అని అన్నారు షాపు యజమానులు ఇంటి ఓనర్లు వీధులలో కూడా సీసీ కెమెరాలు అమర్చాలని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సందర్భంగా అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పైన తెలిపినటువంటి వక్తలు మరియు బస్తివాసులు హాజరై పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

**దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి**

జవహర్‌నగర్ డంప్‌యార్డ్ సైడ్ రోడ్డు వద్ద స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఈ ప్రాంతం అడవి ప్రాంతానికి సమీపంలో ఉండటం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, స్థానిక రిపోర్టర్లు దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్‌ను సందర్శించి, స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు, మరియు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ ఈ వినతిపత్రాన్ని స్వీకరించి, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం ఈ చర్యలు తీసుకోవాలని అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు.




# సమస్యల వలయంలో ఎర్రగొండపాలెం బీసీ బాలురు వసతి గృహం..?

-మరుగుదొడ్లు పనిచేయక..
స్మశానాల గడ్డ పై నిత్యం
కాలకృత్యాలు..?
-డివిజన్ స్థాయి అధికారి
పర్యవేక్షణతో ఆవగింజంతైన మార్పు
రాలే..?
-హాజరులో విద్యార్థుల సంఖ్య
గణం..వాస్తవ పరిశీలనలో సగం..?
-చీకటి పడితే..విద్యార్థుల అవస్థలు..
వర్ణనాతీతం..?
-నేరుగా పాఠశాలలోనే బయోమెట్రిక్
కోసం ప్రత్యేకంగా ఓ సిబ్బంది
కేటాయింపు..?

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**

ప్రకాశంజిల్లా పరిధిలోని ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గల వెనకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం అనునది నిత్యం విద్యార్థులకు సమస్యల వలయంలో చిక్కుకు పోయి నట్లుంది. ఈ యొక్క బీసీ బాలురు వసతి గృహంలో రెగ్యులర్ గా వార్డెన్ నియామకం జరిగినప్పటికీ సక్రమంగా తన విధులను నిర్వర్తించడం లేదన్న ఆరోపణలు కూడా బలంగానే




వినిపిస్తున్నాయి." మూలిగే నక్క మీద.. తాటికాయ పడ్డ " సామెత వల్లే ఈ వార్డనుకు క్షేత్రస్థాయి అధికారులు మరొక్క మండలం వసతి గృహానికి ఇన్చార్జిగా కేటాయించడం పట్ల సామాజిక మేధావుల్లో సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి. అంతేకా కుండా ఎర్రగొండపాలెం బీసీ బాలురు వసతి గృహంలో విద్యార్థులకు చీకటి పడితే..కాల కృత్యాలకు స్మశాన గడ్డల పై నడుచుకుంటూ కొంత దూరం వెళ్లలేక.. అలానే తెల్లవారేసరికి బిగపట్టుకోవడం వంటి విషయాలు ఎన్నోసార్లు జరిగినట్లుగా విద్యార్థులు గతంలో కూడా " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " జిల్లా అధ్యక్షులు " షేక్ మగ్బూల్ భాష " పర్య



వేక్షణ సమయంలో తెలపడం జరిగింది కూడా. ఈ విషయాల పై గడిచిన కొన్ని రోజులుగా పలు పత్రికలలో వార్తలు ప్రచురితమవ్వడంతో స్పందించిన డివిజన్ స్థాయి అధికారి పర్యవేక్షించడంతో వసతి గృహంలోని విద్యార్థులకు కొండంత ఆశ వచ్చినట్లయింది. అయినప్పటికీ రోజులు గడుస్తున్నాయి తప్ప..మౌలిక సదుపాయాల కల్పనలో ఆవగింజంతైన మార్పు కూడా రాకపోవడంతో విద్యార్థుల లేత మనస్సులు తీవ్ర ఆవేదనకు లోనైనాయి. నిత్యం ఈ వసతి గృహం కార్యా లయం హాజరు పట్టికలో ఉన్నటువంటి విద్యార్థుల పేర్లు ఘనంగా ఉన్నప్పటికీ..వీరిలో కొందరి కోసం నేరుగా పాఠశాలలోనే బయోమెట్రిక్ కోసం ప్రత్యేకంగా ఓ సిబ్బంది కేటాయింపుతో ఈ యొక్క వార్డెన్ అతి తెలివితో జిల్లా క్షేత్రస్థాయి అధికారులను సైతం ప్రక్కదోవ పట్టిస్తుండడం జరుగుతుందన్న విమర్శలు కూడా లేకపోలేదు.ఇప్పటికైనా ఎర్రగొండ పాలెం బీసీ బాలురు వసతిగృహం పై సమగ్ర దర్యాప్తు చేసి సంబంధిత విధి నిర్వహణ నిర్లక్ష్య సిబ్బంది పై రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన తరగతుల సంక్షేమం శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలంటూ " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " జిల్లా అధ్యక్షులు " షేక్ మగ్బూల్ భాష " డిమాండ్ చేశారు.

# మల్కాజిగిరి లో పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు

## -బస్తీవాసుల సమస్యలపై చర్చ, వినతిపత్రం సమర్పణ

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో జులై 31వ తేదీన పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, మల్కాజ్గిరి మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీమతి అనంతలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారి జె. పాండు, మల్కాజ్గిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ రెడ్డి, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాస్, భాగ్యనగరం మాల మహానాడు అధ్యక్షులు ఎలిమేలా జ్ఞానేశ్వర్, కటికేలా వివేకానంద, హేమంతు, నాగ మల్లేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నంబర్ శరంగిరీ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.స్థానిక మహిళలు, కార్మికులు, బస్తీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకం అమలులో ఆటంకాలపై చర్చించారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఉచిత విద్యుత్ పథకం సౌలభ్యం కల్పించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.తహసీల్దార్ శ్రీమతి అనంతలక్ష్మి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సివిల్ డే కార్యక్రమం ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నేరేడ్మెట్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ, యువత సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు భద్రతకు కీలకమని పేర్కొన్నారు.ఈ సదస్సు బస్తీవాసుల సమస్యలను వెలుగులోకి తెచ్చి, అధికారులు, ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంలో విజయవంతమైంది.

# తల్లిదండ్రుల శోకం .... ఎవరికి శాపం....?

## -పువ్వులా రాలిపోతున్న పసి మొగ్గలు... -చిన్నారుల మరణాలకు కారకులెవ్వరు...?

## -వెలుగులోకి వచ్చినవి కొన్నైతే.. రానివి ఎన్ని..?

**పాడేరు నిలగిరి వార్త న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకు రెండు నియోజక వర్గాలలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు, వృద్ధులకు, గిరిజనులకు అందాల్సిన వైద్య సేవలు అట్టుకెక్కింది. అనడంలో సందేహమేలేదు. అరకొర మందుల నిల్వలతో అరకొర వైద్య సేవలు అందించి వైద్యులు చేతులు దులుపు కొనే పరిస్థితి నెలకొంది అట్టెక్కిన వైద్య సేవలు వల్లే సరైన వైద్య సేవలు పొందక చిన్నారులు మృత్యువాత పడ్డారా...? అనే దానిపై (పువ్వులా రాలిపోతున్న పసి మొగ్గలు...) జిల్లా వ్యాప్తంగా 22 మండలాలు ఉన్నపటికీ ప్రతి ఏటా పాడేరు, అరకు రెండు నియోజక వర్గాల్లో గర్భిణీ స్త్రీలు కావచ్చు, బాలింతలు కావచ్చు, చిన్నారులు కావచ్చు, గిరిజనులు కావచ్చు, మృత్యువాత పడుతూనే వస్తున్నారు. ఇంత జరుగుతున్న వైద్య ఆరోగ్య శాఖ మాత్రం మిలిమేశాలు లెక్కిస్తూ వస్తుందె తప్ప... మూలాలు కనుగొనే పరిస్థితి లేకే ఈ పరిస్తితి తల క్రిందులై వాడి పోయిన పువ్వుల మాదిరిగా అభం శుభం తెలియని పసి మొగ్గలు ప్రాణాలు కోల్పోతున్నారు.చిన్నారుల మరణాలకు కారకులెవ్వరు...?వెలుగులోకి వచ్చినవి కొన్నైతే.. రానివి ఎన్నెన్నో...? తల్లిదండ్రుల శోకం .... ఎవరికి శాపం....? గత కొన్ని రోజుల పాటు చూస్తే పాడేరు మండలం (లగిసిపల్లి పంచాయతీ మాటుగరువు), గుత్తులపుట్ పంచాయతీ (వంతలగుమ్మి), జి.మాడుగుల మండలం (పెద్దలోచలి,జోలంపుట్), హుకుంపేట మండలం (కొంతెలి కోలని , ములియపుట్) , పెదబయలు మండలం (పోయిపల్లి పంచాయతీ గల్లెలపుట్టు) పరిదిలో చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఇలా చెప్పుకొంటూ పోతే అనేకం ఉన్నమాట నిజమే అని చెప్పక తప్పదు..జిల్లా కలెక్టర్ వారు రివ్యూ చేస్తున్నారనే భయంలో చిన్నారుల మరణాలకు సంబంధించి ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్త లు, ఎం ఎల్ హెచ్ పి లు, అంగన్వాడీ లు, డాక్టర్లు అందరు కలిసి మాఫీ చేస్తున్న రికార్డులు తారుమారు చేస్తున్న మరణాలు ఎన్నెన్నో...? జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటి కప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షణ లేకపోవడం, మందుల కొరత ఉండడం, సీజన్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహనకల్పించకాపోవడం, ముఖ్యంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు,చిన్నారులు సరైనా సమయానికి వైద్య సేవలు అందించక పోవడం వల్లేఎక్కువ మందిబాలింతలు కావచ్చు చిన్నారులు కావచ్చు మృత్యువాత పడుతూనే ఉన్నారు. జిల్లా కలెక్టర్ మాత్రం మరణాలు సంభవిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారు. కాని ఎక్కడ చర్యలు తీసుకొన్న దాఖలాలు ఎక్కడ కనిపించిన పరిస్థితి లేనే లేదు. అందుకే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కూడా నిరక్ష్యంగా వ్యవహరిస్తూరానడంలోసందేహమేలేదు. వీళ్ళ మూలంగా అమాయకుల ప్రాణాలు గాలికి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా చిన్నారుల మరణాలకు సమగ్రమైన విచారణ చేపట్టి సంబంధిత వైద్యాది కారులు, సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలు గిరిజన సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ కు డిమాండ్ చేస్తున్నారు. కాగా చర్యలు తీసుకుంటారో ఉపక్రమిస్తారో వేచి చూడాల్సిందే.





# విజయ్ దేవరకొండ కేసు విచారణ - తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,జూలై31( నీలగిరి వార్త):**

సినీ హీరో విజయ్ దేవరకొండ దాఖలు చేసిన ఫిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్ పై తీర్పు వాయిదా వేసింది. గతంలో విజయ్ దేవరకొండ ఓ మూవీ ఈవెంట్‌లో గిరిజనులను కించపరిచేలా, వారి ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారంటూ గిరిజన సంఘాల నాయకులు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని విజయ్ దేవరకొండ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు విజయ్ తరఫు న్యాయవాది కోర్టులో ఇవాళ తన వాదనలు వినిపించారు. విజయ్ వ్యాఖ్యలు చేసిన రెండు నెలలు తరువాత గిరిజన నాయకులు ఫిర్యాదు చేశారని, ఇందులో దురుద్దేశం ఉందని ఆయన కోర్టుకు తెలిపారు. విజయ్ దేవరకొండ సామాజిక మాధ్యమాల్లో క్షమాపణ కూడా చెప్పారని హైకోర్టుకు వివరించారు. అయితే సోషల్ మీడియాలో చెప్పిన క్షమాపణలు పరిగణలోకి తీసుకోకూడదని ప్రతివాదుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరువురి వాదనలు ముగియడంతో హైకోర్ట్ తీర్పును వాయిదా వేసింది.

# ప్రభుత్వం ప్రకటించినపెన్షన్ల పెంపు హామీని తక్షణమే అమలు చేయాలి

## హుజూర్నగర్ లో జరిగేచేయూత సభను జయప్రదం చేయాలి

**మునగాల: ప్రతినిధి నీలగిరి వార్త: జులై 31**

మునగాల: ఆగస్టు 1న హుజూర్నగర్ లోనిర్వహించే చేయూత పెన్షన్ దారుల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్రనాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, పిలుపునిచ్చారు, గురువారం మండల పరిధిలోని కలకోవ, బారాఖాత్ గూడెం, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించి, వారు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తు పోరాటాలకు గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000/ రూపాయలు వికలాంగులకు 6000/ రూపాయలు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్ పెంచాలని అన్నారు అందుకే ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పెన్షన్ మహాగర్జన సభను జయప్రదం చేయుట కోసం ఆగస్టు 1న హుజూర్నగర్ లో వికలాంగుల చేయూత పింఛన్దారుల మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు దివాంగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, మౌలానా, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, మొలుగూరి శ్రీకాంత్, పల్లె శ్రీరాములు, పనస పుల్లయ్య, ఉప్పయ్య, మండవ వెంకన్న, చిర్ర మైసయ్య, సైదమ్మ, పాతకోట్ల గురవయ్య, కొంపెల్లి వెంకటేశం, ఆయా గ్రామాల వృద్ధులు వికలాంగులు ఒంటరిమహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం.

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని లైగెండా పంచాయతీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు గా విధులను నిర్వర్తిస్తూ పి. రజిత గురువారం పదవి విరమణ చేపట్టారు. స్థానిక ఎంఈఓ ఎస్. సుందర్ రావు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయురాలి రజితను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విధుల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబోధన అందించడంలో శక్తికి మించి కృషి చేసిన ఉపాధ్యాయురాలు రజిత సేవలను ఆయన కొనియాడారు. పదవి విరమణ చేపట్టిన ఉపాధ్యాయురాలు రజిత ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో మెలగాలని ఎంఈఓ ఆకాంక్షించారు. అనంతరం రజిత, విలియం కేరి దంపతులను దుస్సాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే సుబ్బారావు, కే సంజీవరావు, ఎం సత్యనారాయణ, ఎం శ్రీనివాసరావు, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 63’ అడుగుల ఆది గణపతి పోస్టర్ ఆవిష్కరణ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

సి డి వి ఎం కమ్యూనిటీ ఫౌండేషన్ సద్భావ టీం ఆధ్వర్యంలో చోడవరంలో నెలకొల్పబడుతున్న 63 అడుగుల ఆది (మట్టి) గణపతి గోడ పత్రికను గురువారం స్థానిక స్వయంభు విఘ్నేశ్వరాలయంలో ఆవిష్కరించారు. సద్భావ టీం మరియు ఆదిగణపతి 108 కమిటీ ఆధ్వర్యంలో హార్డింజి రెస్ట్ హౌస్ ఆవరణలో 63’ అడుగుల (మట్టి) ఆది గణపతి విగ్రహం నెలకొల్పేందుకు ఆధ్యాత్మికత భావంతో సంకల్ప సిద్ధులయ్యారు. సద్భావ టీం సభ్యులు, ఉత్సవ కమిటీ, భక్తులు వినాయకుని ఆలయం నుండీ హార్డింజి రెస్ట్ హౌస్ వరకు పోస్టర్ ర్యాలీ నిర్వహించి, విశిష్ట సేవా కార్యం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. చోడవరం చరిత్రలో తొలిసారి ఇంతటి విశాలమైన మట్టి వినాయక విగ్రహం ప్రతిష్ఠితమవ్వడం పట్ల స్థానికులు, ప్రముఖులు సీనియర్లు ఆనందంతో స్పందించి, తమ భక్తి శ్రద్ధలను చాటి చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో అహర్నిశలు సేవలందిస్తున్న భక్తులు, కార్మిక మిత్రులకు అందరికి పాంప్లెట్‌లు, మిఠాయిలు అందజేసి, ఆత్మీయతతో ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడివిఎం కమ్యూనిటీ ఫౌండర్ రాజేష్ కొప్పాక, సబ్ రిజిస్ట్రార్ గీతా లక్ష్మి, స్వయంభూ విఘ్నేశ్వర దేవస్థానం ఛైర్మన్ శ్రీ పసుమర్తి సాంబ, ఎంపీపీ గాడి కాసులమ్మ, ఉప్పల రజిని, కుమారి, పసుమర్తి (బ్రూక్ బాండ్) శ్రీను, మూర్తి, సువ్వాడ విజయలక్ష్మి, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, ఆదిగణపతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ మహోత్సవం చోడవరం యొక్క సాంస్కృతిక విశిష్టతను ప్రపంచానికి చాటేందుకు ఉన్నతంగా సాగాలని అందరూ భగవంతునిని ప్రార్థించారు. చోడవరం భవిష్యత్తులో మరొక కాణిపాకం వలె అభివృద్ధి చెందాలని ఆశిస్తూ భగవంతునిని ప్రార్థించారు.



# సుప్రీం తీర్పు సిఎం రేవంత్‌కు చెంపపెట్టు

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్,జూలై31( నీలగిరి వార్త):**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేకానంద తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ స్పీకర్ దగ్గర ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం చరిత్రాత్మకం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఈ తీర్పు చెంపపెట్టు- లాంటింది. ఉపఎన్నికలు ఎలా వస్తాయి అధ్యక్షా అని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును తప్పుపట్టేలా వ్యాఖ్యానించారు. ఇపుడు ఉపఎన్నికలు ఎలా వస్తాయో సుప్రీం కోర్టు చెప్పింది అని వివేకానంద తెలిపారు. సీఎం అధికార మదంతో రాచరికాన్ని తలపించేలా మాట్లాడిన వ్యాఖ్యలకు విరుద్ధంగా సుప్రీం తీర్పు ఇచ్చింది. సుప్రీం తీర్పు మీద ఏ మాత్రం నమ్మకమున్నా పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి. పార్టీ మారగానే ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యత్వాన్ని కోల్పోయేలా చట్టం తెస్తామని ఏఐసీసీ మేనిఫెస్టోలో చెప్పారు. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో అది ఒకటని రాహుల్ చెప్పారు. ఏ మాత్రం తాను మేనిఫెస్టోలో పెట్టిన దానిపై గౌరవమున్నా రాహుల్ ఎమ్మెల్యేల అనర్హత వేటు- కోసం చొరవ చూపాలి అని వివేకానంద పేర్కొన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీది ఓ మాట.. గల్లీలో రేవంత్ రెడ్డిది ఇంకో మాట. ద్వంద్వ ప్రమాణాలకు కాంగ్రెస్ చిరునామాగా మారింది. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించడానికి వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ ఆహ్వానిస్తుంది. ఇక మూడు నెలలు ఆగకుండా స్పీకర్ వెంటనే తన నిర్ణయం ప్రకటించాలి. సుప్రీంకోర్టు తాజా తీర్పు మా పార్టీ తొలి విజయం.. ఈ విజయ పరంపర కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా బుద్ధి తెచ్చుకుని వ్యవహరించాలి అని ఎమ్మెల్యే వివేకానంద మండిపడ్డారు.

# ఆత్మకూరు మార్కెట్ ని అభివృద్ధి చేస్తాను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

**నీలగిరి వార్త ఆత్మకూరు వనపర్తి జిల్లా.**



ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎం.డి. రహమతుల్లా, వైస్ చైర్మన్ నర్వ కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గా టి. రవి కాంత్, టి. రాజు, డి. మోహన్, పి. విష్ణు, ఎస్. శ్యామ్, కామలాకర్ గౌడ్, రాజు, డి. గోవర్ధన్, అరవింద్ రెడ్డి, మన్యమ్మ, నరేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఉద్దేశించి రాష్ట్ర పాడి పరిశ్రమల, మత్స్య క్రీడల శాఖ మంత్రి డాక్టర్ శ్రీహరి, భారత్ క్రికెట్ మాజీ కెప్టెన్ అజారుద్దీన్, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డు లో రైతులకు ఏ సమస్యలు తలెత్తకుండా వారికి నిరంతరం సేవలు అందించాలని అన్నారు. మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పాలక సభ్యులు నిన్నటి వరకు ఒక లెక్క నేటి నుంచి ఒక లెక్క అన్నారు. ఈరోజు నుండి బాధ్యత ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మీరు చేసిన సేవలు గుర్తించి ఇచ్చిన పదవి అన్నారు. ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారత ప్రాంతమని అన్నారు. ఈ ప్రాంతంలో ఉండే రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వారి యొక్క సంక్షేమం, వారి అభివృద్ధి కోసం నిరంతర కృషి చేయాలని అన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పగటి కలలు కంటుందని అన్నారు. మూడున్నర ఏళ్ల తర్వాత మేమే అధికారులకు వస్తున్నామని కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు ఉందని అన్నారు. వారం మూడున్నర ఏళు కాదు 30 ఏళ్ల అయినా అధికారులకు రారని అన్నారు. జూరాల ప్రాజెక్టు, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు లాను కట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. జూరాల ప్రాజెక్టు గేట్లు లూజ్ అయితే ప్రాజెక్టుపై బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలకు తెర లేపారని అన్నారు. లక్ష క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉంటే ప్రాజెక్టు కెపాసిటీ సరిపోతలేదని అనడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్రాజెక్టులో 12 లక్షల క్యూసెక్కుల నీరును నిలువ చేసుకున్న ప్రాజెక్టుకు ఎలాంటి ముప్పు లేదని అధికారులు వెల్లడించారని అన్నారు. మీ మాదిరిగా కాలేశ్వరం ప్రాజెక్టు కాదు కట్టింది. కూలిపోవడానికి అని మంత్రి ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించుకుందాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తొలి సారిగా మైనార్టీ కి చైర్మన్ గా ఎం. డి. రహిమతుల్లాకు అవకాశం. మార్కెట్ యార్డు ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ముస్లిం మైనార్టీలకు గత పాలకులు అవకాశం కల్పించలేదు. మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానిక మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో అయన పెద్ద మనసుతో ఎం. డి. రహిమతుల్లా కు చైర్మన్ పదవి కట్టబెట్టి ఆయన సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. భావద్వేగానికి లోనైన ఎండి రహమతుల్లా. మా నాన్న ఎండి ఉస్మాన్ కాంగ్రెస్ పార్టీ కోసం తన చివరి శ్వాస వరకు కంకణ భక్తుడై పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని నేడు మా నాన్న మా కళ్ళ ముందు లేకపోక పోవడం మా కుటుంబానికి చాలా బాధాకరమని భావద్వేగానికి లోనయ్యారు. మా నాన్న అకాల మరణంతో మా కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నపుడు శ్రీ రాజ రాంభూపాల్ అమ్మాపురం సంస్థాన దీశు లు మమ్ములను ఆదరించి ఆదుకున్నాడని అన్నారు. చైర్మన్ పదవి పోటీ పడిన వారిలో నేను చిన్న వయసు వాడిని. మార్కెట్ చైర్మన్ పదవి కోసం నాకంటే వయసులో పెద్దవారు పదవిని ఆశించినప్పటికీ మంత్రి డాక్టర్ శ్రీహరి అందరికీ నచ్చచెప్పి ఒప్పించి నన్ను మార్కెట్ చైర్మన్ గా చేశారని అన్నారు. మంత్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కల్లుగీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అబేదుల్లా కొత్వాల్, డిసిసిబి చైర్మన్ మావిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి, అమ్మపురం సంస్థాన దీశు లు శ్రీ రాజ శ్రీ రాంభూపాల్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయచూరు పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తులసిరాజు యాదవ్, పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు, అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపీటిసి అయూబ్ ఖాన్, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ తో పాటు వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

## 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు

**న్యూఢిల్లీ,జూలై31( నీలగిరి వార్త):**



తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమ తించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసు కోవాలని ఆదేశించింది. అయితే, ఫిరా యింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయం లో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధిం చాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసు కోవాలని సీజేఐ గవాయ్ ఆదేశిం చారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిం పుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయం లో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనం తరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ పక్రియను పొడిగిం చాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజ కీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీ యాంశంగా మారింది. దాన్ని అరికట్టక పోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధి కారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీం కోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాం గాన్ని పార్లమెంటు సమీక్షిం చాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్’ అన్న సూత్రం వర్తించ కూడదని వ్యాఖ్యానించింది. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వా మ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపు దారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాం గాన్ని పార్లమెంటు సమీక్షిం చాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారు తుందని సుప్రీంకోర్టు అభిప్రా యపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనస భాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మా సనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

## సమాచార హక్కు ప్రచార్ సమితి ఆర్.టి.ఐ జిల్లా కార్యదర్శిగా రామావత్ రమేష్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



ఆర్టిఐ సమాచారం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సమాచార హక్కు ప్రచార సమితి జిల్లా కార్యదర్శి రామావత్ రమేష్ నాయక్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కాట్రవత్ రాజు నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న రామావత్ రమేష్ నాయక్ రమేష్ నాయక్ మాట్లాడుతూ సమాచారం హక్కు ప్రచార్ సమితి ఆర్.టి.ఐ విభాగంలో నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి గా నియమించినందుకు ధన్యవాదములు.. మరియు రాష్ట్ర కమిటీ వారు సూచన మేరకు నా వంతుగా కృషి చేస్తానని, సమాచార చట్టం పై అందరికి అవగాహనా కల్పిస్తానని వారు తెలియచేశారు. ఈకార్యక్రమంలో ఆర్ టి ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు బిక్కులాల్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మూడవత్ మల్లేష్, కొర్ర లచ్చిరాం,మాజీ వార్డు మెంబర్ రామావత్ లచ్చిరాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ జిల్లా యోగాసన ఛాంపియన్‌షిప్‌లో తాటికొల్ వాసి శృజన్ గౌడ్‌కు సిల్వర్ మెడల్-గ్రామీణ ప్రతిభకు పట్టం

దేవరకొండ నీలగిరి వార్త




నల్గొండ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 6వ జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్‌లో తాటికొల్ గ్రామానికి చెందిన పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయ 5వ తరగతి విద్యార్థి పోలగోని శృజన్ గౌడ్ సిల్వర్ మెడల్ సాధించి అద్భుత ప్రతిభ కనబరిచాడు. తెలంగాణ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సహకా రంతో, భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖచే గుర్తించ బడిన ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అనుబంధ సంస్థగా నిర్వహించబడిన ఈ పోటీలు హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన కేంద్రం, ఫణి విహార్, ఎల్ వి. పెట్రోల్ బంక్ వెనుక వైపు, హైదరాబాద్ రోడ్డు, నల్గొండలో జరిగాయి.పోలగోని సైదులు, ప్రియాంక దంపతుల కుమారుడైన శృజన్ గౌడ్, జిల్లా స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతమైన తాటికొల్ నుండి వచ్చి జిల్లా స్థాయిలో యోగాసన పోటీలలో పతకం సాధించడం అభినందనీయమని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ విజయం గ్రామీణ ప్రాంత యువతకు స్ఫూర్తినిస్తుందని, యోగా పట్ల వారిలో ఆసక్తిని పెంచుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ ఛాంపియన్‌షిప్‌లో విజేతలందరికీ నల్గొండ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కోట సింహాద్రి,ఇతర ప్రముఖుల చేతుల మీదుగా పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు.



## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ గిరిజన సంఘం నాయకులు ముందస్తు అరెస్ట్

దేవరకొండ నీలగిరి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ నేపథ్యంలో గిరిజన సంఘాల ఆందోళనలు తీవ్రతరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మోహన్ పవర్ ను మల్లెపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మోహన్ పవర్ నేతృత్వంలో గిరిజన సంఘాలు గాంధీ భవన్ ముట్టడి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టగా, దాన్ని అడ్డుకునేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. లంబాడీ (బంజారా) కులం తెలంగాణలో షెడ్యూల్డ్ ట్రైబ్‌గా ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వకుండా వివక్ష చూపుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల్లో లంబాడీలకు మంత్రి పదవులు దక్కగా, ఇప్పుడు వారికి ఏ ప్రాతినిధ్యమూ లేకపోవడం తీవ్ర నిరసనలకు దారితీసింది. ఈ సందర్భంగా మోహన్ పవర్ మీడియాతో మాట్లాడుతూ, “అరెస్టులతో ఉద్యమం ఆపలేరు. మంత్రి పదవి ఇవ్వకపోతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు తమ సామర్థ్యం చూపించకుండా ఉండరు,” అని హెచ్చరించారు. అలాగే, లంబాడీలను ఏనాడూ పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు మోసపూరితంగా వెనకడుగు వేస్తోందని మండిపడ్డారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంఘాలు నిరసనలు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని జిల్లాల్లో ఉద్యమాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద చిక్కుగా మారే అవకాశముంది.



## దేవరకొండ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐగా పోసిరెడ్డి వెంకటరెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త




దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సిఐ గా పోసిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు ట్రాఫిక్ సమస్యలు గంజాయి పై ఉక్కు పాదం మోపుతానని తెలిపారు. ఇక్కడ సంవత్సరన్నరగా పనిచేస్తున్న సిఐ నరసింహులు డిజిపి ఆఫీస్ కు అటాచ్ చేసినట్లు తెలిసింది.

## ప్రభుత్వం ప్రకటించినపెన్షన్ల పెంపు హామీని తక్షణమే అమలు చేయాలి

### హుజూర్నగర్ లో జరిగేచేయూత సభను జయప్రదం చేయాలి

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: జులై 31

మునగాల: ఆగస్టు 1న హుజూర్నగర్ లోనిర్వహించే చేయూత పెన్షన్ దారుల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్రనాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, పిలుపునిచ్చారు, గురువారం మండల పరిధిలోని కలకోవ, బారాఖాత్ గూడెం, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించి, వారు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తు పోరాటాలకు గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000/ రూపాయలు వికలాంగులకు 6000/ రూపాయలు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్ పెంచాలని అన్నారు అందుకే ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పెన్షన్ మహాగర్జన సభను జయప్రదం చేయుట కోసం ఆగస్టు 1న హుజూర్నగర్ లో వికలాంగుల చేయూత పింఛన్దారుల మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు దివాంగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, మౌలానా, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, మొలుగూరి శ్రీకాంత్, పల్లె శ్రీరాములు, పనస పుల్లయ్య, ఉప్పయ్య, మండవ వెంకన్న, చిర్ర మైసయ్య, సైదమ్మ, పాతకోట్ల గురవయ్య, కొంపెల్లి వెంకటేశం, ఆయా గ్రామాల వృద్ధులు వికలాంగులు ఒంటరిమహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేని ఆదర్శంగా తీసుకొని సేవా భావంతో ముందుకెళ్తున్న కాంగ్రెస్ నేత సంపత్:

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 31:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని తన వంతు సహాయంగా ముందుకెళ్లాలని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నేత కంచుకట్ల సంపత్ అన్నారు. గట్టుపల్ మండలం అంతంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న 90 మంది విద్యార్థిని విద్యార్థులకు టై ,షూ, బెల్టుల కోసం 30 వేల నగదును ప్రధానోపాధ్యాయులు జయప్రద కు గురువారం అందజేశారు. పేద విద్యార్థులకు సాయంగా ముందుకు వచ్చిన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కంచుకట్ల సంపత్ ను స్కూలు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు స్కూల్లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అడగగానే ఆర్థికసాయం అందజేసినవారికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం, గ్రామశాఖ అధ్యక్షులు ఐలయ్య ,మాజీ సర్పంచ్ శేఖర్, చందా వెంకటేశం, మోతిలాల్, నరసింహ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు పదవి విరమణ సహజం

నీలగిరి వార్త, సూర్యాపేట

ఉద్యోగులకు పదవి విరమణ సహజమని టిజీ ఎస్ ఆర్టీసీ సూర్యాపేట అసిస్టెంట్ మేనేజర్ సైదులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో గురువారం ఆర్టీసీ కండక్టర్ గా ఏపూరు దామోదర్, శ్రామిక్ గా విధులు నిర్వర్తించి గురువారం పదవి విరమణ పొందిన తాడూరి వెంకటేశ్వర్లు పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 33 సంవత్సరాలుగా నిబద్ధతతో, ఎంతో క్రమశిక్షణతో, కండక్టర్ గా ఏపూరు దామోదర్, శ్రామికుగా తాడూరి వెంకటేశ్వర్లు సుదీర్ఘకాలం విధులను నిర్వర్తించడం అభినందనీయమని వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా వారిని ఆర్టీసీ సిబ్బంది, బంధుమిత్రులు, స్నేహితులు, శాలువా,బొకేతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సూపరింటెండెంట్ లు రమశ్రీ, ధనమ్మ, రమేష్, ఏకాంబరం, శేషగాని సుధాకర్ గౌడ్, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి, ఆర్టీసీ యూనియన్ నాయకులు సుంకరి శ్రీనివాస్, ఎన్ సీ సైదులు, సాగర్, ఏపూరు నవ్య, తదితరులు పాల్గొన్నారు



## పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం

### లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేత...

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూలై 31

పేదవారికి కడుపు నింపే ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం,నూతన రేషన్ కార్డుల కార్యక్రమాన్ని మించిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు.మండలంలో తాడ్వాయి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద గురువారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులు మీసేవ ద్వారావచ్చిన దరఖాస్తులు పరిశీలన చేసి వాటి ఆధారంగా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన వారందరికీ సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోమపంగు గోపి,యూత్ నాయకులు జిల్లేపల్లి వినయ్, రేషన్ డీలర్ కస్తాల లక్ష్మి, మాజీ వార్డు సభ్యురాలు మచ్చ మంగతాయరమ్మ,కె లింగయ్య, లబ్ధిదారులకు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం సామజిక బాధ్యత అరుదైన ఏ నెగటివ్ బ్లడ్ రక్తదానం చేసిన రక్తదాతలు రాజు,అనిల్ జనచైతన్య ట్రస్ట్

నీలగిరి వార్త, హుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని సింధు హస్పటల్ లో నేరేడుచర్ల మండలం కేంద్రానికి చెందిన నకిరేకంటి ప్రసాద్ కి సర్జరీ నిమ్మితం రెండు యూనిట్ల 'ఏ' నెగటివ్ రక్తం అత్యవసరంగా కావాలని నగేష్ అనే వ్యక్తి జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడంతో తక్షణమే ట్రస్ట్ సభ్యులు స్పందించి 'ఏ' నెగటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ లు అనిల్,సీతారాంపురం గ్రామానికి చెందిన రాజు తో మాట్లాడి రెండు యూనిట్ల 'ఏ' నెగటివ్ బ్లడ్ రక్తదానం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యతని,ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని కాపాడుకోవచ్చని,కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మమని, ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, రక్తదానం చేయడం చాలా గొప్ప పనని, మనం రక్తాన్ని సృష్టించలేమని,దానం మాత్రమే చేయగలమని,ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చని, హుజూర్ నగర్,సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తాము రక్తదానం చేస్తూ, చేయిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి,పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్,నవీన్,కాశి విశ్వనాథ్,కె. సాయి,జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో గురువారం బోనాల పండుగ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలురు పోతురాజుల వేషాలతో సందడి చేయగా, బాలికలు బోనాలు ఎత్తుకుని ఊరేగించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పేర్ల రమేష్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇళ్లలో తయారు చేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ,డప్పు చప్పుళ్లు, పోతరాజు వేషధారణ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ఐసి ప్రీమియం కలెక్షన్ కౌంటర్ ప్రారంభం

దేవరకొండ నీలగిరి వార్త



ఎల్ఐసి పాలసీదారులకు మరింత సేవలు అందించడం కోసం ఎల్ఐసి ప్రీమియం కలెక్షన్ కౌంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా ఎల్ఐసి ప్రీమియం కలెక్షన్ కౌంటర్ ను ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ బి ఏ , వి. లిమ్యా నాయక్ తో కలిసి నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ ఎల్ఐసి కార్యా లయం తో సమానంగా కేంద్రం పనిచేస్తుందని ఆరు నెలల రెన్యువల్ పాలసీలు కలెక్షన్స్ ఇక్కడ నేరుగా తీసుకుంటారని తెలిపారు. నిర్వాహకులు వి. లిమ్య నాయక్ మాట్లాడుతూ దేవరకొండ రూరల్ ప్రాంతం కావడం వల్ల ఉదయం ఆఫీస్ కార్యాలయం 10 గంటలకు ముందు మొదలై సాయంత్రం ఐదు గంటల తర్వాత కూడా ఈ కౌంటర్ పనిచేస్తుందని 7/24 అందుబాటులో పాలసీదారులకు సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఈ యొక్క కౌంటర్ను నిర్వహిస్తున్నామని తెలిపారు . ఇది కేవలం డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ బి ఎ వారికి మాత్రమే ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ వి. లిమ్య నాయక్,శంకర్ నాయక్, ఎల్ఐసి బ్రాంచ్ ఉద్యోగులు ఏజెంట్లు డివోలు తదితరులు పాల్గొన్నారు.

## వనంవారికిష్టాపురంలో ఎరువుల దుకాణంపై ఆకస్మిక తనిఖీ

### - అనుమతులులేని ఫెర్టిలైజర్లు సీజ్

**ముదిగొండ నీలగిరి వార్త జూలై 31.**

ముదిగొండ మండలంలోని వనంవారికిష్టాపురం గ్రామంలో ఉన్న తెలంగాణ ఆగ్రోస్ ఎరువుల దుకాణంపై గురువారం అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిణి సరిత, ఎస్ఐ గుమ్మడి హరిత ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టబడ్డాయి. నల్లగొండ నుంచి దిగుమతి చేసిన ఎరువులు అనుమతి లేకుండా విక్రయించబడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన అధికారులు అక్కడికి చేరుకున్నారు.తనిఖీల సమయంలో స్టాక్ రిజిస్టర్లు, ఇన్వెంటరీ వివరాలను పరిశీలించిన అధికారులకు అనుమతి లేని కొన్ని ఫెర్టిలైజర్ ప్యాకెట్లు దొరికాయి. వెంటనే వాటిని సీజ్ చేసిన వ్యవసాయ అధికారిణి సరిత, దుకాణ డీలర్‌ను కఠినంగా హెచ్చరించారు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం అనుమతులు లేకుండా ఎరువులను విక్రయిస్తే శిక్షార్హమని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎరువుల వ్యాపారులు చట్టప్రకారం లైసెన్సులు కలిగి ఉండి మాత్రమే వ్యాపారం నిర్వహించాలనీ, రైతులు నాన్-ఔథరైజ్డ్ ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ఈ తనిఖీలో కీలక సమాచారం వెలుగు చూసింది. ఘటనపై అధికారులు మరింత విచారణ చేపట్టనున్నారు.



## రాష్ట్రంలోనే అత్యుత్తమ క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలి.

### జాతీయ స్థాయి ప్రమాణాలతో వసతులు కల్పించాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మరియు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాల ఏర్పాటు పై హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జాతీయ స్థాయి ప్రమాణాలతో రాష్ట్రంలోనే అత్యుత్తమ క్రీడా పాఠశాలను వరంగల్ లో ఏర్పాటు చేయాలనీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు సూచించారు. ముందుగా వరంగల్ లో స్పోర్ట్స్ మరియు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 15నుండి క్రీడా పాఠశాల ప్రారంభించడానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక క్రీడా పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 80మంది విద్యార్థులతో క్రీడా పాఠశాలను ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అందుకు అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు హాస్టల్ వసతి, ఇండోర్, అవుట్ డోర్ క్రీడలకు కావాల్సిన ఏర్పాట్లు, తరగతి గదులను ఏర్పాటు చేయాలనీ సూచించారు. తాత్కాలికంగానే ఏర్పాటు చేస్తున్న సుమారు 2సంవత్సరాల పాటు విద్యార్థులు ఉండనున్న నేపథ్యంలో పనుల్లో నాణ్యత పాటించాలని అన్నారు. పాఠశాల ఏర్పాటుకు సంబందించిన జీవోను విడుదలకు తాము కృషి చేస్తామని, అధికారులు త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలనీ సూచించారు. అలాగే జీవో



విడుదల అయిన వెంటనే జిల్లా కలెక్టర్ భూ బాధలయింపుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ స్థాయి ప్రమాణాలతో, అన్ని హంగులతో కూడిన అత్యుత్తమ పాఠశాల నిర్మాణానికి సంబందించిన డిపిఆర్ సిద్ధం చేయాలనీ సూచించారు. రేపు ఉదయం 9గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియాన్ని అందరం కలిసి పరిశీలిద్దామని, అవసరమైన మరమ్మత్తులు, మౌలిక వసతుల కల్పనపై అక్కడే చర్చిద్దామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, జిల్లా యువజన క్రీడా అధికారులు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖండాంతరాలు దాటిన ప్రేమ పెళ్లి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్.... ఇరుగుపొరుగు.. గ్రామాలు పట్టణాలు జిల్లాలు.. రాష్ట్రాలతో పాటు... దేశాలు దాటి.. ప్రేమ వివాహాలు సాగుతున్నాయి.. విద్య కోసం... ఉద్యోగ జీవనం కోసం.. విదేశాలకు వెళుతున్న.. భారతీయ యువత.. అక్కడి.. అమ్మాయిలతో.. మనసులు పంచుకుంటూ.. పెద్దలను ఒప్పించి.. మన స్వదేశంలో.. మన భారతీయ పద్ధతి లో... అత్యంత ఘనంగా.. వివాహ వేడుకలు నిర్వహించుకుంటున్నారు.. వరంగల్. పోచమ్మ మైదానికి చెందిన డాక్టర్ అశోక్ సునీతల కుమారుడైన.. రితేష్.. అమెరికా లోని పిట్స్ బర్గ్.. చెందిన జూలీయాన్.. అమ్మాయితో.. గురువారం.. వెంకటేశ్వర గార్డెన్లో.. ప్రేమ వివాహాన్ని.. అత్యంత ఘనంగా... బంధుమిత్రులు కుటుంబ సమేతంగా... నిర్వహించారు.. మన వివాహ తంతును.. అమెరికా.. అమ్మాయి కుటుంబ సభ్యులు.. ఆధ్యాంతం.. ఆనందంగా.. జరుపుకోవడం.. పెళ్లి.. విచ్చేసిన అందర్నీ ఆకట్టుకుంది.

## ములుకనూరు సహకార సంఘం సేవలు భేష్

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### -ములుకనూరు పాల డెయిరీ, సహకార బ్యాంకును సందర్శించిన జిల్లా కలెక్టర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ములుకనూరు మహిళా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న పాల డెయిరీ నిర్వహణ, అదేవిధంగా ములు కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం లోని ములు కనూరు మహిళా సహకార పాల సంఘం (డెయిరీ), ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంను హనుమ కొండ జిల్లా కలెక్టర్ సందర్శిం చారు. పాల డియిరీ ని సందర్శించిన కలెక్టర్ మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో డెయిరీ ఎప్పుడు ప్రారం భించారు, ఎంత పెట్టుబడి, ఎలాంటి వనరులతో ప్రారంభించారు, గ్రామాలలో పాల సేకరణ ఎలా చేస్తారని, సేకరించిన పాల క్వాలిటీని ఎలా పరీక్షిస్తారని, రవాణా సదుపాయాలు, ప్రాసెసింగ్ ఏ విధంగా చేస్తుంటారని, రోజువారీగా ఎన్ని వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, మహిళా సంఘాల ప్రతినిధులకు ఎంత ప్రయోజనం కలుగుతుందని, ఏయే ప్రోడక్టుకు లాభాలు వస్తుంటాయని డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డెయిరీ నిర్వహణకు సంబం ధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధి కారులు, మహిళా సంఘాల ప్రతి నిధులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. డెయిరీలో గ్రామాల వారీగా సేకరించిన పాలను ఏ విధంగా పాశ్చరైజేషన్, శీతలీకరణ, పాల ప్యాకెట్ల తయారీ భాగాలు, రవాణా వాహనాలను కలెక్టర్ పరిశీలించి వాటిని గురించిన వివరాలను జీఎం భాస్కర్ రెడ్డి ని అడిగి తెలుసు కున్నారు. అనంతరం భీమ దేవరపల్లి గ్రామంలో పాల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల పాల సేకరణ జరుగుతుంది, పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాడి రైతులకు బిల్లుల చెల్లింపు గురించిన వివరాలను పాల సేకరణ కేంద్రం నిర్వహిస్తున్న మహి ళలను కలెక్టర్ మాట్లాడి వాటి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా ములు



కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ బ్యాంకు ద్వారా ఎన్ని రకాల లోన్లు ఇస్తున్నారని, లోన్ రికవరీ ఎలా చేస్తుం టారని, సేవింగ్స్ చేస్తున్న ఖాతా దారులకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారని కలెక్టర్ అడగగా జీఎం రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వర రావు వాటి వివరాలను తెలియ జేశారు. సహకార రంగంలో దశాబ్దాలుగా మహిళా డెయిరీ, సహకార గ్రామీణ పరపతి సంఘం విజయ వంతంగా సాగుతుండడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ స్ఫూర్తితోనే పరకాల మహిళా డెయిరీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహిళా డెయిరీని సందర్శించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మహిళా సహకార సంఘం డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ సిటీ మిషన్ గడువు పెంచాలనీ

### పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

### స్మార్ట్ సిటీ మిషన్ గడువును జూన్ 2026 వరకు పొడిగించాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని స్మార్ట్ సిటీ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పెంచాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ వరంగల్, కరీం నగర్ నగరాల్లో ఇంకా పూర్తి కాకపోయిన పనుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. వరంగల్ నగరంలో కొన్ని పనులు పూర్తయ్యేలోపు స్మార్ట్ సిటీ మిషన్ గడువు ముగిసి పోయిందని దీంతో నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు అందడం లేద న్నారు. ఈ నేపథ్యంలో స్మార్ట్ సిటీ మిషన్ గడువును జూన్ 2026 వరకు పొడిగించాలని అన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు రాతపూర్వక సమాధానంలో వివరాలు వెల్లడించారు. స్మార్ట్ సిటీస్ మిషన్ ఇప్పటికే మార్చి 31, 2025న ముగిసిందని, ఇకపై పొడిగింపు ఉండదని తెలిపారు. ఇంకా మిగిలిన పనులను ప్రతి నగరంలో ఉన్న ప్రత్యేక సంస్థలు (%బ్రాం%) ద్వారానే పూర్తి చేయాలని తెలిపారు.ప్రస్తుతానికి గ్రేటర్ వరంగల్‌లో రూ.1,800 కోట్లలో రూ.1,386 కోట్ల విలువైన 119 పనులు పూర్తయ్యాయి. ఇంకా రూ.415 కోట్లతో 40 పనులు జరుగుతున్నాయి. కరీంనగర్‌లో రూ.1,094 కోట్లలో రూ.979 కోట్ల విలువైన 49 పనులు పూర్తయ్యాయి. రూ.115 కోట్లతో 12 పనులు ఇంకా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ద్వారా పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలియజేశారు. మిషన్ గడువు పూర్తి అయినప్పటికీ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నగరాల్లో మిగిలిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

## హనుమకొండ లష్కర్ బజార్ లో సఖి కేంద్ర సాక్షి వన్ స్టాప్ సెంటర్ ను ప్రారంభించిన.

### ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్ ,నగర మేయర్ గుండు సుధారాణి.

**హనుమకొండ నీలగిరి వార్త.**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధి లోని 6వ డివిజన్ లష్కర్ బజార్ లో రూ.65 లక్షల వ్యయం తో నిర్మించిన సఖి కేంద్ర (%ఖుఎంప్త్రఅ ౯అవ ళ్శీజూ జవత్‌వతీ% ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై సంయుక్తం గా ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చేన్నం మధు, హన్మకొండ సి డి పి ఓ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను తనిఖీ చేసిన మేయర్.

### చెత్త తరలింపు ప్రక్రియ వేగవంతం గా కొనసాగాలని ఆదేశం.

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

హన్మకొండ లోని బాలసముద్రం వెహికల్ షెడ్ లో బల్దియా నిర్వహిస్తున్న ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో చెత్త తరలింపు తీరు ను నగర మేయర్ గుండు సుధారాణి గురువారం ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త తరలింపు తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ద్వితీయ చెత్త తరలింపు కేంద్రం లోకి చేరే చెత్తను వేగవంతం గా తరలించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్,సురేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ దేవరకొండ సురేందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ నగరంలోని 11 వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సురేందర్ గురువారం తన పుట్టినరోజు సందర్భంగా విజయ వాడ లోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని, ఏలూరు లోని ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని స్థానిక డివిజన్ నాయకుల తో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నియోజకవర్గం ప్రజలు, 11 వ డివిజన్ ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.గత ఐదు సంవత్స రాల నుండి ప్రతి సంవత్సరం తన పుట్టిన రోజు సందర్భంగా తాను ఈ దేవాల యములను దర్శించుకుంటానని నియోజకవర్గం, డివిజన్ ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో అయన వెంట నాగరాజు, తాళ్లపెల్లి రమేష్, చందు, కుమారస్వామి, సన్నీ కుర్న వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఏవివి పాఠశాల విద్యార్థుల విజయ కేతనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని ఏవివి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఈనెల 29 న హన్మకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలోని షాట్ పుట్ విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న శనిగరపు లక్ష్మీ ప్రసన్న ద్వితీయ స్థానం ఎనిమిదవ తరగతి చదువుతున్న అడ్డూరి ఝాన్సీ తృతీయ స్థానం సాధించినారు. వీరిని ఈ రోజు పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని కావున విద్యార్థులు క్రీడలను ఎంచుకొని జీవితంలో పైకి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్, విజయలక్ష్మి, రమాదేవి, వీరేశలింగం, వసంత రాణి, అనూష వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్‌లు దోహదపడుతాయి

## తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్ట్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**






పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దొహదపడు తాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా ఎర్పాటు రెండవ తెలంగా పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్ట, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్, ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు జరగన్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంతెలిజెన్స్, యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరీటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీ అండ్‌టి, ఆక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్వాడ్, ప్రోపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా ఈ పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిధి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తున్నాని. మీరందరిపై నమ్మకం వుంది. మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని. ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. ఈ కార్య క్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్ కుమార్, షేఖ్ సలీమా, రాజమహేంద్ర నాయక్, పిటిసి ప్రిన్స్‌పాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ మండల అధ్యక్షులు ప్రశ్నాశిక్షణ శిబిరంలో పాల్గొన్న. వరంగల్ బిజెపి ముఖ్య నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ మండల అధ్యక్షుల ప్రశ్నిక్షణ శిభిరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి ఇంజరింగ్ కళాశాల లో రెండు రోజులు మండల అధ్యక్షుల శిక్షణ తరగతులు ను పి మురలీధర్ రావు జాతీయ నాయకులు జ్యోతి ప్రజ్వలన జేసీ ప్రారంభించినారు. ఈ శిక్షణ తరగతుల లో మొత్తం ఏడు కాలంశాలు జరుగుతాయి మొదటి కాలంశం పి మురలీధర్ రావు మోదీ సూపరిపాలన పేదల సుంక్షేమం కోసం తీసుకున్న ముఖ్య విధానాలు పై శిక్షణ ఇస్తారు. రెండవ కాలంశం ఎన్ రాంచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వీరు బిజెపి పార్టీ వికాసం, ఉద్యమల పై శిక్షణ ఇస్తారు. ఈ శిభిరం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డి, ఎం ధర్మారావు జాతీయ కౌన్సిల్ సభ్యులు, డా విజయ రామారావు, వన్నాల శ్రీరాములు,ప్రశిక్షణ తరగతుల కన్వీనర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ రావు, క్రాంతికుమార్, కొండేటి శ్రీధర్,సంతోష్ రెడ్డి, కుసుమ సతీష్, రథనం సతీష్ షా, డా వి వెంకటరమణ,డా విజయ చందర్ రెడ్డి శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.




# కార్మికుల పనివేళలా మార్పు కొత్త విధానంపై నిర్ణయం తీసుకోలేదు.

## సి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజిరెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ నగరంలోని 66 డివిజన్లో కార్మికుల పనివేళలా మార్పు కొత్త విధానంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోబడలేదని, దీనిపై సుదీర్ఘంగా చర్చలు లోతైన అధ్యయనం చేసిన తదుపరి నిర్ణయం తీసు కోవడం జరుగుతుందని, కావున పాత పద్ధతి పద్ధతి ప్రకారమే యధావిధిగా పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిర్వర్తించాలని సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవాదాయ శాఖలో ఈ-ఆఫీసు సర్వీసును ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ.

## ఇక పారదర్శకంగా ఫైళ్ల క్లియరెన్స్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖలో ఫైల్స్ క్లియరెన్స్ పనితీరును వేగవంతం చేసేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రాధాన్యత నిస్తున్నారు. గురువారం తెలంగాణ సచి వాలయంలో దేవాదాయ శాఖకు సంబం ధించి ప్రధాన కార్యాలయం కమిష నరేట్‌లో ఈ-ఆఫీస్ సర్వీసును మంత్రి ప్రారంభించారు. ఈ కొత్త విధానం ద్వారా దేవాదాయ శాఖ ప్రధాన కార్యాల యంలో పెండింగ్ ఫైల్ వ్యవహారాలు వేగంగా, పారదర్శకంగా ముందుకు వెళ్ళ నున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ ఎస్. వెంకటరావు తదితరులు ఉన్నారు. దేవాదాయ శాఖలో పాలనా సంస్కరణలకు ఊతం: మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ-ఆఫీస్ వల్ల దేవాదాయ శాఖలో సంస్కరణలు జరుగుతాయని, ఇదొక గొప్ప ముందడుగు అని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ-ఆఫీసు ద్వారా ఫైల్స్ త్వరగా, ఆలస్యం లేకుండా క్లియర్ చేయవచ్చన్నారు. డిజిటల్‌గా అన్నీ ట్రాక్ అవుతాయన్న కారణంగా సిబ్బంది మధ్య అపోహలు ఉండవన్నారు. అలాగే, ఫైల్స్ మాయం కావడం, తడిసిపోవడం, దొంగతనం లేదా అగ్ని ప్రమాదాల్లో నష్టం చెందడం లాంటి సమస్యలు ఉండవన్నారు. ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా ఫైల్స్ క్లియర్ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఉన్నతాధి కారులు, ఈ-ఆఫీసు వల్ల వారి కార్యాలయాల్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. అత్యవసర ఫైల్స్‌ను ప్రత్యేకంగా గుర్తించేందుకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. కొద్ది రోజుల్లో యాదగిరిగుట్ట టెంపుల్ సర్వీసులను కూడా డిజిటలైజ్ చేస్తామని, అనంతరం రాష్ట్రంలోని 30 పెద్ద దేవస్థానాలల్లో ఈ ఆఫీసు సర్వీసులు వినియోగిస్తామన్నారు. దీంతోపాటు పీఏలు, సీసీలు లాంటి మధ్యవర్తుల జోక్యం చాలా తక్కువవు తుందన్నారు ఈ-ఆఫీస్ సాఫ్ట్‌వేర్‌ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ అభివృద్ధి చేసిందని శైలజా రామయ్యర్ తెలిపారు. దీంతోపాటు అప్లికేషన్ నిర్వహణ లో ఎటువంటి ఇబ్బందులు ఉండబోవని, పారదర్శకతకు ప్రాధాన్యత ఉంటుం దన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాఘవాచారి, టెక్నికల్ మేనేజర్ సవిత హాజరయ్యారు. ఈ-ఆఫీసు ద్వారా కారుణ్య నియామకానికి మంత్రి సురేఖ ఆమోదం. ఈ-ఆఫీసు ప్రారంభోత్సవంలో భాగంగా మంత్రి కొండా సురేఖ మొదటి ఫైల్‌ను ఈ-అప్లికేషన్ ద్వారా ఆమోదించారు. ఒక కారుణ్య నియామక ప్రక్రియను పూర్తి చేశారు. నవీన్ కుమార్ అనే వ్యక్తికి తన తండ్రి మరణించగా దేవాదాయ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని మంత్రి సురేఖ మం జూరు చేశారు. ఈ-ఆఫీసు ప్రక్రియను విజయ వంతంగా చేసినందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట రావును మంత్రి అభినం దించారు. గత 15 రోజులుగా కమిషనర్ స్వయంగా కంప్యూట రైజేషన్ పనులను పర్యవేక్షిం చారని కొనియాడారు. ప్రతి సిబ్బందికి తగిన శిక్షణ కల్పించారని, ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలులోకి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

# ఫిరాయింపులపై సుప్రీం తీర్పును స్వాగతిస్తాం.

## ఎంపీ రవిచంద్ర.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ 3 మాసాలలోగా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతిం చారు. సుప్రీంకోర్టు ఈరోజు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక మైనదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పును అనుసరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చర్యలు తీసు కుంటారన్న ఆశాభావాన్ని ఎంపీ రవి చంద్ర వ్యక్తం చేశారు. ఒకపార్టీ బీ-ఫారంపై గెలిచిన చట్టసభల ప్రతినిధులు ఇంకో పార్టీలోకి ఫిరాయించిన సందర్భాల్లో వారికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సంవత్సరాల పాటు నాన్చడాన్ని న్యాయమూర్తులు తప్పు బడుతూ,త్వరితగతిన నిర్ణయం తీసుకోవలసిందిగా ఆదేశాలివ్వడం ఆహ్వానించదగినదని ఎంపీ వద్దిరాజు అన్నారు.

# బీసీ బిల్లుల ఆమొదంకై సమిష్టిగా అఖిలపక్షంతో ఢిల్లీలో దీక్షలు చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



**-పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం**

**రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో ఆగష్టు 6 న బీసీ**

**-ధర్నా బీఅర్ఎస్ కరీంనగర్ లో ఆగస్టు8 న బీసీ గర్జన**

**-తెలంగాణ జాగృతి హైదరాబాద్లో ఆగష్టు 4 నుండి 7 వరకు నిరాహారదీక్ష!**

**-స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయకుంటే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది!**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్య, ఉపాధి ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభల్లో 2025 మార్చి 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు బిల్ 3 బిల్ 4 లను రూపొందించి పంపిన వేరు వేరు రెండు బిల్లులు పెండింగ్లో ఉండడంతో పాటుగా రాష్ట్ర కేబినెట్లో పంచాయతీరాజ్ చట్టం 2018 నీ సవరించి గవర్నర్ ఆమోదంకై పంపిన అర్డినేన్స్ కూడ కేంద్రంలో పెండింగ్లో ఉన్నందున అట్టి బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆగస్టు 5 న డిల్లీలోని జంతర్మంతర్ వద్ద మహాధర్నా చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అలాగే ఆగష్టు 8న కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన బీసీ గర్జన చేపట్టి తదుపరి రాష్ట్రపతిని బీసీ బిల్లుల ఆమోదంకై కలుస్తామని ప్రకటించడం అలాగే బీసీ రిజర్వేషన్ల సాధనకు ఆగష్టు 4 నుండి 7 వ తేదీ వరకు హైద్రాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరాహారదీక్షను చేపట్టనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడ ప్రకటించడం పట్ల పొలాస నరేందర్ హర్షం ప్రకటించారు. కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం తెలుపాలని సమిష్టిగా సమన్వయంతో అఖిలపక్షాన్ని బీసీ సంఘాలను కలుపుకొని డిల్లీలో దీక్ష చేపట్టాలని ప్రధానిని రాష్ట్రపతిని కలవాలని బిల్లుల ఆమోదం పొందేవరకు ఢిల్లీలోనే మకాం పెట్టాలని సిఎంకి నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 25 లోపున స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని సెప్టెంబర్ 30 లోపున స్థానిక ఎన్నికలు పూర్తి చెయ్యాలని రాష్ట్ర హైకోర్టు 25జూన్ న ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం విధితమేనని పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21 న ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు పార్లమెంట్లో బీసీ బిల్లుల ప్రస్తావన గవర్నర్ ద్వార కేంద్రానికి వెళ్లిన ఆర్డినెన్స్ కు ఆమోదం తెలుపకపోవడం బాధాకరమని,బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యంపై కోర్టు విధించిన గడువు లోపున స్థానిక ఎన్నికలు జరుగకపోవచ్చునన్న అనుమానాలు బీసీ వర్గాల్లో వ్యక్తమగుచుండేనని,జాప్యం జరిగితే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని నరేందర్ అన్నారు.

# అభిమానం చాటుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్లు కడప పెట్టుకుంటున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో కలసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికీ చెందిన నాయిని నరహరి- లావణ్య దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఇల్లు మంజూరి అయ్యిందని చాలా సంవత్సరాల ఎదురు చూపుల తర్వాత స్వంత ఇంటి కల నెరవేరడం పట్ల సంతొషం వ్యక్తం చేశారు ఇల్లు నిర్మాణ దశలో ఉండి ప్రస్తుతం ఇళ్లు కడప పెట్టుకున్న సందర్భంగా పూజా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో తమ అభిమానాన్ని చాటుకున్నారు ప్రజా ప్రభుత్వంలో తమకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.





# ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి.

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.

## కమిషనర్ చాహాత్ బాజ్ పాయి పదవి విరమణ పొందిన ఈ ఈ శ్రీనివాస్ కు సన్మానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. గురువారం పదవి విరమణ పొందుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ కు బల్దియా, జే ఏ సి సంయుక్త ఆధ్వర్యం లో జిడబ్ల్యూ ఎంసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మేయర్, కమిషనర్ హాజరై శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ శ్రీనివాస్ జీ డబ్ల్యూ ఎం సి లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బల్దియాలో ఐదు సంవత్సరాలు సమర్థవంతంగా సేవలు అందించారని కితాబిచ్చిన మేయర్ పదవి కి మాత్రమే విరమణ ఉంటుందని సేవకు కాదని సామాజిక సేవలో కొనసాగాలని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ బల్దియాలో మంచినీటి సరఫరా, ఇంజినీరింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేశారన్నారు. వారి 38 సంవత్సరాల నిర్విరామ సేవలను తోటి అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న శ్రీనివాస్ ను ఉన్నతాధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈ ఈ శ్రీనివాస్ కు బల్దియా ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో రూపొందించిన సన్మాన పత్రాన్ని మేయర్ చేతుల మీదుగా ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, ప్రవీణ్, అదనపు కమిషనర్ జోనా, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, జె ఏ సి అధ్యక్షులు బొట్ల రమేష్ కార్యవర్గ సభ్యులు బాకం సంతోష్ రాజరపు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తెయూలో ఇంజనీరింగ్ కళాశాల

## ఉత్తర్వులు జారీ.. ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థుల కల నెరవేరింది. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజి నీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో యూనివర్సిటీ, ప్రభుత్వ మెడి కల్ కాలేజీ ఉన్నా.. ఇంజినీరింగ్ కాలేజీ మాత్రం లేదు. దీంతో ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి మంజూరు చేసింది. జిల్లాలోని డిచ్‌పల్లి శివారులో జాతీయ రహదారికి ఆనుకొని విశాలమైన ప్రాంగణంలో తెలంగాణ యూనివర్సిటీ ఉంది. విశ్వవిద్యాలయంలో డిగ్రీ కాలేజీతో పాటు, ఎల్ ఎల్ బీ, పీజీ కోర్సులు, పీహెచ్‌డీ అందుబాటులో ఉన్నాయి. అయితే యూనివర్సిటీ ప్రాంగణంలోనే తాజాగా ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వం సమ్మతం తెలిపింది. ఉమ్మడి జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు ఇంజి నీరింగ్ చదువుతున్నారు. అయితే స్థానికంగా కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఉన్నప్పటికీ ప్రభుత్వ కళాశాల లేక ఇన్నాళ్లు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో జిల్లాలో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు కొన్నేళ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కాలేజీని ఇంజినీరింగ్ కాలేజీగా మారుస్తారని గతంలో ప్రచారం జరిగింది. తాజాగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి తెయూలో తరగతులు ప్రారంభించాలని ఉన్నత విద్యా మండలి కార్యదర్శి యోగితా రాణా జీవోలో పేర్కొన్నారు. తెయూలో రెండు నెలల క్రితం రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాల కిష్టారెడ్డి పర్యటించారు. ఆ సందర్భంగా ఇంజి నీరింగ్ కాలేజీ ఏర్పాటు ఆవశ్యకతను సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. ఇప్పటికే రూ.22 కోట్ల రూసా నిధులతో నిర్మించిన అతిపెద్ద సైన్స్ భవనం ఉందని వారు తెలిపారు. దీంట్లో కాలేజీ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం ఆర్థిక భారం పడదని చెప్పినట్లు సమాచారం. ఆయన ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తో కాలేజీ ఏర్పాటుకు ఆమోదం తెలిపి నట్లు సమాచారం. జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి గతంలో ప్రతిపాదనలు పంపారు. తెలంగాణ యూనివర్సిటీలోనే ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ రావడంతో విద్యార్థుల్లో ఆనందం



వ్యక్తమవుతోంది. అలాగే 2025-26 విద్యా సంవత్సరానికి గాను బీటెక్ (సీఎస్ఈ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్, ఐటీ, డాటా సైన్స్ కోర్సులను మంజూరు చేసింది. ఇంజి నీరింగ్ కాలేజీల్లో సీట్ల భర్తీకి తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయింది. దీంతో రెండో విడతలో తెలంగాణ యూని వర్సిటీలో ఏర్పాటు చేసే కాలేజీలో సీట్లను భర్తీ చేయనున్నారు. ఈ ఏడాదే తరగతులు ప్రారంభం కానున్నాయి. బీటెక్ సీఎస్ఈ, ప్రస్తుతం డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్‌కు సంబంధించిన మరో మూడు కోర్సులను ప్రవేశ పెట్టనున్నారు. మొత్తం నాలుగు కోర్సుల్లో 60 చొప్పున 240 సీట్లు ఈ కాలేజీలో భర్తీ చేస్తారు. ఉమ్మడి జిల్లా విద్యాపరంగా ఇప్పటికే ముందంజలో ఉంది. నిజామాబాద్ , కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. డిచ్‌పల్లిలో తెలంగాణ యూని వర్సిటీ ఉంది. అలాగే రుద్రూర్‌లో ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, కామారెడ్డిలో డెయిరీ టెక్నాలజీ కాలేజీలు ఉన్నాయి. ఫుడ్ సైన్స్ , డెయిరీ టెక్నాలజీ కాలేజీల్లో ఈఏపీ సెట్ అగ్రికల్చర్ కోర్సుల కౌన్సెలింగ్ ద్వారా సీట్లను భర్తీ చేస్తారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటవుతున్నందున విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు
### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఆగష్టు 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతుల ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే
### -సాప శివరాములు,నీల నాగరాజు
### -బీసీ సంక్షేమ,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ గోడప్రతుల ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు శివరాములు,నాగరాజు లు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని బీసీ ఉద్యమ శక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని,ఈ సభకు దేశంలోని అఖిల పక్ష రాజకీయ పార్టీల నేతలను,ఓబీసీ జాతీయ నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జాతీయ స్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,నీల నాగరాజు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు మార్కంటి భూమన్న,మాజీ జెడ్పీటీసీ కొత్తపల్లి మల్లన్న,జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ హఫీజ్,గోవర్ధన్,విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు లింగమయ్య,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయం లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సిబ్బంది పదవీ విరమణ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో సహాయక ఇంజనీర్ (సివిల్) గా పని చేస్తున్న ఆర్ లక్ష్మణ్ రావు మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నుండి బదిలీ పై వేములవాడ లో పని చేస్తున్న జి.లక్ష్మణ్ పదవీ విరమణ పొందారు ఈ సందర్భంగా ఆలయ ఈఓ రాధా బాయి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చిరు సత్కారం అందజేశారు అనంతరం ఆలయ యూనియన్ ఆధ్వర్యం లో శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్ర పటం మరియు ప్రసాదము అందజేశారు ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ తో పాటు యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ ఏఈఓ లు పర్యవేక్షకులు ఈఈ డిఈఈ లు ఏఈ లు మరియు ఇతర సిబ్బంది ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నోట్ బుక్కుల పంపిణీ.
### చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పంపిణి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ 55వ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధు మహేష్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం పాఠశాల సిబ్బంది మరియు ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఫార్మెటివ్ అసైన్ మెంట్ బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించడం జరిగిందని ట్రస్టు సభ్యులు తెలియజేశారు ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్కులు అందించడం సంతోషంగాఉందని అంతేకాకుండా మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఇంకా మరెన్నో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పాత సంతోష్ పొలాస రాజేందర్ ప్రభుత్వ ఉన్నత పస్తశాల ప్రధానోపాధ్యా యులు రాజారత్నం పీఈటి ఎంఏ అబ్దుల్ ఉల్ హక్ ఖాన్ ఎంఆర్పి నగేష్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే శాఖ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం
### పలు సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లిన సభ్యులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రైల్వే శాఖ డిఆర్ఎం ఆధ్వర్యంలో ప్రత్యేక డి ఆర్ యు సి సి సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సమావేశంలో డి ఆర్ యు సి సి సభ్యులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా పలు సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రైల్వేస్టేషన్లో సమస్యలపై డిఆర్ఎం లోకేష్ వైష్ణయ్ మాట్లాడుతూ కామారెడ్డి రైల్వే స్టేషన్ కు సంబంధించిన స్థానిక అశోక్ నగర్ కాలనీలోని రైల్వే గేట్ సమస్యలపై త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. అంతే రైల్వే స్టేషన్ లో ఉన్నటువంటి సమస్యలు ప్లాట్ఫారం వెడల్పు చేయడం సెకండ్ ఫ్లాట్ ఫామ్ లో బుకింగ్ కౌంటర్ వర్తక వ్యాపారస్తుల కొరకు ముంబై నుండి వెళ్లే వారికి కామారెడ్డి టికెట్ బుకింగ్ కౌంటర్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిసిఎం సెక్రటరీ అనిరుద్ పమర్ డి ఆర్ యు సి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని ఆదర్శంగా తీసుకొని సేవా భావంతో ముందుకెళ్తున్న కాంగ్రెస్ నేత సంపత్

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 31:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని తన వంతు సహాయంగా ముందుకెళ్లాలని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నేత కంచుకట్ల సంపత్ అన్నారు. గట్టుపల్ మండలం అంతంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న 90 మంది విద్యార్థిని విద్యార్థులకు టై ,షూ, బెల్టుల కోసం 30 వేల నగదును ప్రధానోపాధ్యాయులు జయప్రద కు గురువారం అందజేశారు. పేద విద్యార్థులకు సాయంగా ముందుకు వచ్చిన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కంచుకట్ల సంపత్ ను స్కూలు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు స్కూల్లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అడగగానే ఆర్థికసాయం అందజేసినవారికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం, గ్రామశాఖ అధ్యక్షులు ఐలయ్య ,మాజీ సర్పంచ్ శేఖర్, చందా వెంకటేశం, మోతిలాల్, నరసింహ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## స్టార్ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థి ప్రతిభకు దేశస్థాయి లో గుర్తింపు
### కొడగు సైనిక్ స్కూల్, కర్ణాటక లో ప్రవేశం
### డి ఈ ఓ సహా పలువురి అభినందనలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



విద్యార్థి జీవితంలో ఒక మైలురాయి విజయాన్ని నమోదు చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థి సిద్దుల హర్షవర్ధన్ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన రక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సంస్థలలో ఒకటైన కొడగు సైనిక్ స్కూల్,కర్ణాటక లో ప్రవేశం పొంది జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో డి ఈ ఓ విద్యార్థిని అభినందిస్తూ హర్షవర్ధన్ సాధించినది ఒక అసాధారణ ఘనత అని , ఈ విజయం కేవలం విద్యకు సంబంధించినది మాత్రమే కాదని,దేశ సేవకు పునాదులు వేయడంలో కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ నేపథ్యం గల విద్యార్థులు కూడా క్రమశిక్షణ, నిరంతర కృషి, అంకిత భావం ఉంటే ఎంతటి ఘన విజయాన్ని అయినా సాధించవచ్చునని హర్షవర్ధన్ నిరూపించాడని, ఈ విజయం వెనుక తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉన్నదని అభినందించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. భాస్కరరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, సహ విద్యార్థులు హర్షవర్ధన్ ప్రతిభను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

## బీసీ బిల్లు సాధన కోసం తెలంగాణ జాగృతి పార్టీ ఆధ్వర్యంలో నిరహర సమ్మె పోస్టర్ ఆవిష్కరణ
### కవిత ఆదర్శం లో ఆగస్టు 4 వ తేది నుండి 72 గంటల నిరాహార సమ్మె

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ అగ్రహారం లో తెలంగాణ జాగృతి పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 4 నుండి 7 వ వరకు 72 గంటలు కవిత ఆధ్వర్యంలో నిరహర సమ్మె పోస్టర్ ఆవిష్కరణ చేశారు 72 గంటల సమ్మె నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పెదపురం కుమార స్వామి యూపిఎఫ్ ఇంచార్జ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాగపురి రాజు యూపిఎఫ్ యూత్ లీడర్ పూసల వినయ్ రజక జాగృతి సిరిసిల్ల జిల్లా మంద అనిల్ కుమార్ కురుమ సంగం లక్ష్మణ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రజక సంఘం అంజనేయులు వేములవాడ జిల్లా మండల ప్రెసిడెంట్ దేవేందర్ సిరిసిల్ల జిల్లా యూత్ గర్రెపెల్లి సాయి కుమార్ గౌడ సంఘం అఖిలేష్ చెర్ల రాజు చెర్ల అజయ్ శ్రీకాంత్ బూర బలగొని రాజు సతీష్ రాజు శ్రీకాంత్ అనిల్ రాము తదితరులు సంఘ నాయకులు మరియు జాగృతి నాయకులు పాల్గొనడం జరిగింది అని తెలిపారు



## వేములవాడ అర్బన్ మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ లో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలనికి చెందిన బిఆర్ఏస్ మహిళా అధ్యక్షురాలు నాగరం కణకవ్వ 50 మంది తో కలసి కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరడం జరిగింది వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సమావేశం లో పెద్ద ఎత్తునా మహిళా లు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి.గితే

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు రాజన్న సన్నిధిలోకి రాగానే ఆలయ అర్చకులు వేద పండితులు ఎస్పీ కి వేదమంత్రాలతో స్వాగతం పలికారు దర్శనం తర్వాత ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించారు ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని ఎస్పీ కి అందజేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు




పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు.



అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు. మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ణష్ట్రతీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.

# ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్



ఇంగ్లాండ్‌తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్?కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్?కు ప్లేయింగ్ ఎలెవన్?లో చోటు దక్కే ఛాన్స్?లు ఉన్నాయని పేర్కొన్నాయి. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం. అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్?గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్?లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాగా, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్?లో బుమ్రా అన్ని మ్యాచ్?లు ఆడడని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్?లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్?లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్?లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్?లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్?లో బుమ్రా బౌలింగ్ లో వేగం కూడా బాగా తగ్గింది. 140 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వేసిన బంతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది.

# లేని నిబంధనలు అమలు చేస్తున్నారు పిచ్ క్యూరేటర్ పై గిల్ విమర్శలు



ద ఓవల్ పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టీస్ పై భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ ఫైరయ్యాడు. ఈ టూర్ లో నాలుగు టెస్టులు ఆడినప్పటికీ, ఫోర్టీస్ లా వేరే ఇతర మైదాన క్యూరేటర్ ప్రవర్తించ లేదని పేర్కొన్నాడు. మంగళవారం పిచ్ ను పరిశీలిస్తున్న భారత బృందం దగ్గరికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలని సూచించాడు. అలాగే గ్రౌండ్ మధ్యలోకి కూలింగ్ బాక్స్ తీసుకు రావద్దని కాస్త రూడ్ గా ప్రవర్తించాడు. దీంతో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, ఫోర్టీస్ మధ్య వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. తామెప్పటి నుంచే క్రికెట్ ఆడతున్నామని, రూల్స్ విషయం తమకు చెప్పవద్దని గంభీర్ కాస్త ఘాటూగా బదులిచ్చాడు. దీనికి సంబంధించిన ఫూటేజీ సోషల్ మీడియాలో వైరలైంది. మాజీ క్రికెటర్లతో సహా,క్రికెట్ అభిమానులు ఈ సంఘటనపై షాకయ్యారు. గతంలో ఏ పిచ్ క్యూరేటర్ కూడా ఈ విధంగా ప్రవర్తించాలేదని మండి పడుతున్నారు. ఇక తాజాగా ఈ ఘటనపై గిల్ మాట్లాడుతూ.. తనకు తెలిసినంత వరకు పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలనే రూల్ లేదని పేర్కొన్నాడు. తాము మాములు షూలను మాత్రమే ధరించామని, ఫోర్టిస్ ఇలా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించాడు. స్పైక్స్ ఉన్న షూలను వేసుకున్నట్లయితే పిచ్ పాడయ్యే అవకాశం ఉంటుందని, తాము మాత్రం రబ్బర్ స్పైక్స్ లేదా బేర్ ఫూట్ తోనే ఉన్నామని, ఫోర్టిస్ ఇలా ఎందుకు చెప్పాడో అర్థం కాలేదని తెలిపాడు. అలాగే ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల వేదికల క్యూరెటర్లు ఇలా ప్రవర్తించ లేదని గుర్తు చేశాడు. ఇక తొలి రెండు టెస్టుల వరకు సాఫీగా నడిచిన ఈ సిరీస్ ను మూడో టెస్టు నుంచి కాస్త ఉద్రిక్తంగా నడిచింది. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్ లో ఆట చివర్లో ఇంగ్లాండ్ ఓపెనర్లు బ్యాటింగ్ చేయడానికి రావడానికి తాత్సారం చేయడం, పదే పదే సమయం వృథా చేయడంతో గిల్ ఫైరయ్యాడు. ఆ తర్వాత భారత బ్యాటింగ్ సమయంలోనూ ఇంగ్లాండ్ ఆటగాళ్లు స్లెడ్జింగ్ కు దిగారు. ఇక నాలుగో టెస్టు మాండేటరీ అవర్ తర్వాత మ్యాచ్ ముగిద్దామని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రతిపాదించగా, భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తిరస్కరించారు. దీంతో ఇది కూడా వివాదానికి దారితీసింది. మొత్తానికి గత రెండు టెస్టుల నుంచి సిరీస్ హాట్ హాట్ గా సాగుతోంది. తాజాగా దీనికి తోడు పిచ్ క్యూరేటర్ వివాదం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. ఇక పిచ్ వివాదంపై స్పందించేందుకు బెన్ స్టోక్స్ నిరాకరించడం కొసమెరుపు.

నుంచి సిరీస్ హాట్ హాట్ గా సాగుతోంది. తాజాగా దీనికి తోడు పిచ్ క్యూరేటర్ వివాదం అగ్నికి ఆజ్యం

# ప్రో కబడ్డీ లీగ్ కు రంగం సిద్ధం

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.






# వైభవ్ సూర్యవంశీకి బిగ్ ఛాన్స్..

## ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక..

ఆస్ట్రేలియా పర్యటన కోసం బుధవారం నాడు భారత అండర్-19 జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఆస్ట్రేలియా పర్యటనకు కూడా ఎంపిక చేశారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను చాటేందుకు గొప్ప అవకాశంగా చెప్పవచ్చు. సీఎక్కే తరపున అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో బీసీసీఐ 17 మంది ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసింది. 5 మంది స్టాండ్‌బై ప్లేయర్ల జాబితాను కూడా సెలక్షన్ ప్యానెల్ ప్రకటించింది. సెప్టెంబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్-19 జట్టు, ఆస్ట్రేలియా అండర్-19 టీంతో 3 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేలా షెడ్యూల్ చేశారు. మల్టీ డే మ్యాచ్ 4 రోజులపాటు జరుగుతుంది. సెప్టెంబర్ 21న మొదటి మ్యాచ్ జరగనుంది. ఈ పర్యటనలో చివరి మల్టీ డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతుంది. %ఖ్రూ%లో అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఇంగ్లాండ్ పర్యటనకు సెలక్ట్ చేయగా.. చారిత్రాత్మక ప్రదర్శన చేసి అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్ 19 జట్టుకు ఆయుష్ మాత్రే సారథిగా వ్యవహరించనున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 100 పరుగులు, 6 లిస్ట్ %ూ% మ్యాచ్‌లలో 132 రన్స్, 8 %ు%20లలో 265 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో ఆడిన 7 మ్యాచ్‌లు (5 వన్డేలు, 2 టెస్టులు)లో వైభవ్ సూర్యవంశీ మొత్తం 445 పరుగులు చేశాడు. ఇందులో 143 పరుగుల చారిత్రాత్మక శతక ఇన్నింగ్స్ కూడా ఉంది. వైభవ్ కేవలం 78 బంతుల్లోనే ఆ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ 10 సిక్సర్లు, 13 ఫోర్లు బాదడం విశేషం.


# కేకేఆర్ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్?



ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు. అందుకే కేకేఆర్ అతని కోసం ఇంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 వేలానికి ముందు కేకేఆర్ ఒక పెద్ద తప్పు చేసింది. టీమ్‌కు మూడో ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దీని పర్యవసానంగా, అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా మారాడు. అయ్యర్ వెళ్లిపోవడంతో కేకేఆర్‌కు పెద్ద నష్టం వాటిల్లింది. మొదట కెప్టెన్ మారాడు, ఆ తర్వాత టీమ్ ఆడే విధానం కూడా మారిపోయింది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 5 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగలిగింది.

# ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

## విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా




విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.

# కింగడమ్ మూవీని చూసి మెచ్చుకున్న హిమాన్షు

## లవ్ ఎమోజీతో ఐలవ్‌యూ అంటూ విజయ్ రిప్లై

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు రావు వీక్షించాడు. ఈ సినిమాపై ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. స్క్రీన్ కూడా చాలా పెద్దగా ఉండడంతో, ప్రేక్షకులంతా సినిమాను బాగా ఎంజాయ్ చేస్తూ అరుస్తున్నారు. థియేటర్ వాతావరణం మొత్తం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండడమే కాకుండా. చాలా ఎనర్జీ కనిపించింది. అలాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటన అద్భుతంగా ఉంది. సినిమా అయితే నాకు చాలా నచ్చిందంటూ హిమాన్షు రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై విజయ్ స్పందిస్తూ.. హిమాన్షు లవ్ యూ అంటూ లవ్ ఎమోజీలను పెట్టాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.




# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

# విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు

## నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు- హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు- చెప్పింది.



# రుణం ఇప్పిస్తానంటూ 5కోట్లకు టోకరా

## తమిళ నటుడు శ్రీనివాసన్ అరెస్ట్

తమిళ సినీ పరిశ్రమలో 'పవర్ స్టార్'గా గుర్తింపు పొందిన ఎస్. శ్రీనివాసన్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఢిల్లీకి చెందిన ఓ సంస్థను రూ.1000 కోట్ల రుణం ఇప్పిస్తానంటూ హామీ ఇస్తూ, అడ్వాన్స్‌గా రూ.5 కోట్లు తీసుకుని మోసం చేసిన ఆరోపణలపై ఆయనను ఢిల్లీ పోలీసులు చెన్నైలో అరెస్ట్ చేశారు. 2010లో 'బ్లూ కోస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ లిమిటెడ్' అనే సంస్థకు రూ.1000 కోట్లు లోన్ ఇప్పిస్తానని శ్రీనివాసన్ హామీ ఇచ్చాడట. దీనికి బదులుగా.. వారి దగ్గర నుంచి రూ.5 కోట్లు- అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. నెల రోజుల్లో లోన్ వస్తుందని రాకపోతే డబ్బులు తిరిగిఇస్తానని హామీ ఇచ్చాడు. అయితే నెల కంటే ఎక్కువ రోజులు గడుస్తున్న లోన్ మంజూరు కాకపోవడంతో మోసపోయామని గుర్తించిన సంస్థ యాజమాన్యం పోలీసులను ఆశ్రయించింది. అయితే ఈ కేసుపై విచారణ చేపట్టిన పోలీసులు.. దర్యాప్తులో భాగంగా రూ. 5 కోట్లు- నేరుగా శ్రీనివాసన్, అతని భార్య బ్యాంకు ఖాతాలకు బదిలీ అయినట్లు- గుర్తించారు. అంతేకాదు ఈ డబ్బుని అతడి వ్యక్తిగత అవసరాల కోసంతో పాటు- సినిమాల నిర్మాణానికి ఉపయోగిం చినట్లు తేలింది. ఇక ఈ కేసులో దర్యాప్తునకు సహకరించకుండా, విచారణకు హాజరుకాకుండా 2018 నుంచి శ్రీనివాసన్ తప్పించుకుని తిరుగుతున్నాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో కోర్టు అతడిని నేరస్థుడిగా ప్రకటించింది. అతడు చెన్నైలో ఉన్నట్లు- తెలవడంతో అతడిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం ఢిల్లీకి తరలించారు.

# మనమే కొట్టినాం.. రష్మిక ట్వీట్




విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో - అన్ని ఈ టీ-÷-వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె-క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.